Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 126 విశాఖపట్నం, 24 ఫిబ్రవరి 2024 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జున పరిశీలించారు. వివిధ కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులకు ప్రారంభోత్సవం చేసే నిమిత్తం మార్చి 1న దేశ ప్రధాని విశాఖ పట్టణం వస్తున్న నేపథ్యంలో ఏయూ వేదికగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ మేరకు సిటీ పోలీస్ కమిషనర్ డా॥ ఎ. రవిశంకర్, జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ, ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్, హెచ్.పి. సి.ఎల్. ఉన్నతాధికారులతో పాటు ఆంధ్రా యూనివర్సిటీ మైదానాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉదయం పరిశీలించారు. దేశ ప్రధాన మంత్రి వస్తున్న నేపథ్యంలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. బలమైన బ్యారికేడ్లు వేయాలని, విద్యుత్ సంబంధిత సమస్యలేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, తాగునీటి వసతి, పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆయా విభాగాల అధికారులకు సూచించారు. ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ఉన్న హెలిప్యాడ్‌ను పరిశీలించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.

పోలీస్ కమిషనర్, జీవీఎంసీ కమిషనర్, హెచ్.పి.సి.ఎల్. ఉన్నతాధికారులతో ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్షించారు. ఏయే విభాగాలు ఏయే

(మిగతా 2లో)

దేశ చరిత్రలో తొలిసారి 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు : సీఎం

లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో ఏపీ సీఎం జగన్ మరింత దూకుడు పెంచారు. వరుస సభలు, సమావేశాలతో హోరెత్తిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ సామాన్యులకు మరింత చేరువ అవుతున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం ఒంగోలులో పర్యటించి స్థానికులకు ఇళ్ల స్థలాలపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాల పంపిణీచేసి, లబ్ధిదారులకు కన్వేయన్స్ డీడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి జగన్ మాట్లాడారు. 31 లక్షల పేదలకు ఇళ్ల పట్టాలను పొసెషన్ సర్టిఫికెట్ల రూపేణా, అన్ డివైడెడ్ షేర్ ప్లాట్ల రూపేణా ఇచ్చే కార్యక్రమం జరిగిందని జగన్ అన్నారు. దేశ చరిత్రలో తొలిసారి 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలను సైతం రిజిస్ట్రేషన్ చేసి అక్కచెల్లెమ్మల చేతుల్లో పెడుతున్నామని జగన్ పేర్కొన్నారు.

"రాష్ట్రంలో పేదలందరికీ ఇళ్ల స్థలాలిచ్చే విషయం గానీ, శాశ్వతంగా మేలు చేసే అడుగులు వేసే విషయంలో గానీ, ఇళ్ల నిర్మాణం విషయంలో గానీ గత ప్రభుత్వానికి, మన ప్రభుత్వానికి తేడా ఎంత ఉందో గమనించాలి. మనం చేసే ప్రతి పని 58 నెలల కాలంలో వేసిన ప్రతి అడుగూ పేదల జీవితాలు మారాలి, వారి ప్రజరుకులు మారాలి, పేద పిల్లలు ఎదగాలి, భవిష్యత్‌లో పేదరికం నుంచి బయటకొచ్చే పరిస్థితి రావాలని ప్రతి అడుగూ పడింది. పేదలకు ఒక న్యాయం, పెద్దలకు మరో న్యాయం ఉండటానికి వీల్లేదని, పేదలకిచ్చే ఇళ్ల పట్టాలను కూడా రాష్ట్రంలో ఐఏఎస్ అధికారులకు గానీ, ఎమ్మెల్యేలకు ఇచ్చే పట్టాలుగానీ, ఏ నిబంధనలైతే వాళ్లకు పెడతామో అటువంటి నిబంధనలతో ఇళ్ల పట్టాలను అందించాం" అని సీఎం జగన్ వెల్లడించారు.

"58 నెలల మన ప్రయాణంలో ప్రతి అడుగూ కూడా ఒక విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చే విధంగా అడుగులు

(మిగతా 2లో)

ఏపీలో వామపక్షాలతో ఎన్నికల పొత్తుపై చర్చించాం: షర్మిల

విపక్ష ఇండియా కూటమి రాష్ట్రాల వారీగా సీట్ల సర్దుబాటు చేసుకుంటూ వస్తోంది. ఇండియా కూటమిలో ప్రధాన పార్టీగా ఉన్న కాంగ్రెస్, తన మిత్ర పక్షాలతో వివిధ రాష్ట్రాల్లో సీట్ల పంపకంపై చర్చలు జరుపుతోంది. నేడు ఏపీలో రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల సీపీఐ, సీపీఎం అగ్రనేతలతో సమావేశం అయ్యారు.

సీపీఐ నుంచి రామకృష్ణ, జల్లి విల్సన్, అక్కినేని వనజ, నాగేశ్వరరావు, సీపీఎం నుంచి శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, గఫూర్ హాజరయ్యారు. ఏపీలో మొత్తం 175 అసెంబ్లీ స్థానాలు, 25 ఎంపీ స్థానాల్లో పోటీ చేస్తామని షర్మిల ఇప్పటికే ప్రకటించారు. అయితే, ఇండియా కూటమిలోని భాగస్వామ్య పక్షాలను కూడా దృష్టిలో ఉంచుకుని, నేడు మిత్ర పక్షాలకు సీట్ల కేటాయింపుపై చర్చించారు. దీనిపై షర్మిల ట్వీట్ చేశారు.

"ఆంధ్ర రాష్ట్ర హక్కుల

(మిగతా 2లో)



ఏపీలో నోటాతో కాంగ్రెస్ పోటీ పడుతోంది

కాంగ్రెస్ పార్టీపై వైసీపీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి మరోసారి సెటైర్లు వేశారు. ఏపీలో నోటాతో కలిసి ఐదో స్థానం కోసం కాంగ్రెస్ పోటీ పడుతోందని ఆయన ఎద్దేవా చేశారు. 2019 ఎన్నికల్లో 32,505 ఓట్ల తేడాతో నోటా చేతిలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయిందని అన్నారు. గోవా, మధ్యప్రదేశ్, కర్ణాటకల అనుభవంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చాలా ఈజీగా చిలిపోతారని చెప్పారు. కాంగ్రెస్‌కు వేసే ప్రతి ఓటు కూడా వేస్టేనని అన్నారు. ఎన్నికల్లో గెలిచే పార్టీకే ఓటు వేయాలని, వైసీపీకి ఓటు వేయాలని కోరారు. ఎక్స్ వేదికగా ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు.

పీపుల్-ఫోకస్డ్ సీఈఓ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న ఎన్ఎల్‌సీ ఇండియా సీఎండీ ప్రసన్న కుమార్

చెన్నై, (విశాఖ సమాచారమ్): ది లీలా యాంబియన్స్ గురుగ్రామ్‌లో ఈటీ హెచ్ఆర్ వరల్డ్, ది ఎకనామిక్ టైమ్స్ యొక్క హెచ్ఆర్ వర్టికల్ ద్వారా ప్రతిష్ఠాత్మకమైన "పీపుల్-ఫోకస్డ్ సీఈఓ ఆఫ్ ది ఇయర్" అవార్డుతో గౌరవనీయులైన పరిశ్రమ నాయకుడు, ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్ సీఎండీ ప్రసన్న కుమార్ మోటుపల్లిని సత్కరించారు. సంస్థలోని వ్యక్తుల-కేంద్రీకృత నాయకత్వ సంస్కృతిని పెంపొందించడంలో ప్రసన్న కుమార్ యొక్క అసాధారణమైన అంకితభావాన్ని ఈ ప్రశంస గుర్తిస్తుంది.

ఎన్ఎల్‌సీఐఎల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్‌గా, ప్రసన్న కుమార్ మోటుపల్లి ప్రజల శ్రేయస్సు మరియు అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడంలో నిబద్ధతను స్థిరంగా ప్రదర్శించారు. ఎన్ఎల్‌సీఐఎల్ ఉద్యోగులలో సాధికారత, ఆవిష్కరణ మరియు కలుపుగోలుతనం అతని దూరదృష్టితో కూడిన నాయకత్వంలో వెల్లివిరుస్తున్నాయి.

ప్రఖ్యాత ది లీలా యాంబియన్స్ గురుగ్రామ్‌లో ఈటీ హెచ్ఆర్ వరల్డ్ హోస్ట్ చేసిన అవార్డు వేడుక, ఉత్తమ నాయకత్వం మరియు హెచ్ఆర్‌ల సమర్థతలను గుర్తిస్తూ పరిశ్రమ నాయకులు, హెచ్ఆర్ నిపుణులు మరియు గౌరవనీయులైన అతిథులను ఒకచోటకు చేర్చింది. అసాధారణమైన నాయకత్వ లక్షణాలను మరియు అనుకూలమైన పని వాతావరణాన్ని సృష్టించే అంకితభావాన్ని ప్రతిబింబిస్తున్న శ్రీ ప్రసన్న కుమార్ మోటుపల్లి యొక్క అత్యుత్తమమైన విజయాలు అతణ్ణి అత్యంత నిష్ణాతులైన నామినీల జాబితాలో నిలిపాయి.

తన అంగీకార ప్రసంగంలో, ప్రసన్న కుమార్ మోటుపల్లి ఈ గుర్తింపుకు కృతజ్ఞతలు తెలుపుతూ, సంస్థ ఈ విజయాన్ని సాధించడంలో మొత్తం ఎన్ఎల్‌సీఐఎల్ బృందం యొక్క కీలక పాత్రను ఉద్ఘాటించారు. ఎన్ఎల్‌సీఐఎల్ ప్రతి వ్యక్తి అభివృద్ధి చెందడానికి దోహదపడే పని ప్రదేశంగా ఉండేలా చూసుకుంటూ నిరంతరం కలుపుగోలుతనం, సానుభూతి మరియు నిరంతర అభివృద్ధి విలువలను సమర్థించడంలో తన నిబద్ధతను పునరుద్ఘాటించారు.

పీపుల్-ఫోకస్డ్ సీఈఓ ఆఫ్ ది ఇయర్ అవార్డు ప్రసన్న కుమార్ మోటుపల్లికి అందించబడింది. ఇది ఎన్ఎల్‌సీఐఎల్‌లో శ్రేష్ఠత మరియు సాధికారత సంస్కృతిని పెంపొందించడం అతని ఆదర్శవంతమైన నాయకత్వానికి మరియు అచంచలమైన అంకితభావానికి నిదర్శనం. ఉద్యోగుల శ్రేయస్సు పట్ల అతని దార్శనిక విధానం మరియు నిబద్ధత పరిశ్రమలలోని నాయకులకు ప్రేరణగా నిలుస్తుంది.

ప్రసన్న కుమార్ మోటుపల్లి ఎన్ఎల్‌సీఐఎల్ ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్. ఇది ఇంధన రంగంలో శ్రేష్ఠత మరియు ఆవిష్కరణలకు, నిబద్ధతకు ప్రసిద్ధి చెందిన ప్రముఖ సంస్థ. ఖమ్మం వాస్తవ్యులైన ప్రసన్న కుమార్ మోటుపల్లి తన 35 సంవత్సరాల సాగిన కెరీర్‌తో, సంస్థాగత వృద్ధిని నెరవడానికి సమగ్ర మరియు ప్రజల యొక్క సాధికారత అనే సంస్కృతిని పెంపొందించడానికి అంకితమైన దార్శనిక నాయకుడిగా తనను తాను నిరూపించుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
దేవదాయ-ధర్మదాయ శాఖ
శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం
ఇంద్రకీలాద్రి, విజయవాడ.
అందరికీ
శుభ ఆహ్వానం

అవధాన సరస్వతీ పీఠాధీశ-బృహత్ ద్విసహస్రావధాని
బ్రహ్మశ్రీ డా॥ మాడుగుల నాగఫణి శర్మ వారిచే
శ్రీదుర్గా సౌందర్యలహరి మహాశతావధానం
ది.26.02.2024, సోమవారము నుండి ది.01.03.2024, శుక్రవారం వరకు
సమయం : ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు
మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు.
వేదిక : తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ.
సదా శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల సేవలో...
కర్నాటి రాంబాబు
చైర్మన్ ధర్మకర్తలమండలి
కె.ఎస్.రామరావు
కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కలెక్టర్

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రధానమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్

పనులు చేపట్టాలి, ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే అంశాలపై క్షుణ్ణంగా చర్చించారు. కార్యక్రమంలో రెవెన్యూ, పోలీస్, హెచ్.పి.సి.ఎల్. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రాజీవ్ గోయల్, అభిషేక్ త్రివేది, సురేంద్ర గుప్త, సిఐఎం (హెచ్.ఆర్.) కిరణ్ కుమార్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

దేశ చరిత్రలో తొలిసారి 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు : సీఎం

పద్మాయని మీ బిడ్డగా సంతోషపడుతున్నా. గ్రామానికి, గ్రామ ప్రజలకు, పట్టణ ప్రజలకు అందించే పౌర సేవల విషయంలో, ఇంటింటికీ తలుపు తట్టి అందించే సేవల విషయంలో విప్లవాత్మకమార్పులు తెచ్చి మనందరి ప్రభుత్వం అడుగులు ముందుకు వేసింది. ఈ విప్లవాలకు మూలం పేదలకో న్యాయం, పెద్దవారికో న్యాయం అన్న విధానాన్ని ప్రతి అడుగులోనూ మార్చేసేయాలి అనే తపన, తాపత్రయంతో పడిన అడుగులు" అని జగన్ అన్నారు.

"మొట్ట మొదటి సారిగా పిల్లలు చదువుకుంటున్న చదువుల్లో బైజూస్ కంటెంట్‌ను అనుసంధానం చేస్తూ తీసుకొచ్చాం. గవర్నమెంట్ బడుల్లో పిల్లలకు 8వ తరగతికి రాగానే పిల్లల చేతుల్లో ట్యాబ్స్ పెట్టి ప్రయివేటు, కార్పొరేట్ బడులకన్నా ఇంకా గొప్ప స్థాయిలో నడిపిస్తున్నాం. పేద పిల్లలు వెళ్లే గవర్నమెంట్ బడులు మారాయి. 6వ తరగతి నుంచి ప్రతి క్లాసు రూములో డిజిటల్ బోధన. ఐఎఫ్ పీ ప్యానల్స్. పేద పిల్లలు కాన్వెంట్ డ్రస్, షూస్, చిక్కటి చిరునవ్వులతో పిల్లలు కనిపిస్తారు. ఇంగ్లీషు మీడియం మొదలు, సీబీఎస్ఈ నుంచి ఈరోజు కార్పొరేట్ బడులు పోటీ పడటానికి కష్టపడేలా ఐబీ దాకా గవర్నమెంట్ బడులను తీసుకుని పోతున్నా" అని జగన్ అన్నారు.

ఏపీలో వామపక్షాలతో ఎన్నికల పొత్తుపై చర్చించాం: షర్మిల

కోసం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఈ ప్రయాణంలో భాగంగా వామపక్షాలతో పొత్తు, ఉమ్మడి పోరాటం సాగించే అంశాలపై చర్చ జరిగింది. కలిసికట్టుగా పోరాటాలు చేస్తే ఏదైనా సాధ్యం. ఉమ్మడి కార్యాచరణ, సీట్ల సర్దుబాటుపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం. రాష్ట్రంలోని అధికార, ప్రతిపక్షాలు బీజేపీకి బానిసలుగా మారి మన హక్కులను కాలరాస్తున్నాయి. రాష్ట్రానికి మేలు జరగాలన్నా, విభజన హామీలు నెరవేరాలన్నా, అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం" అని షర్మిల స్పష్టం చేశారు.

చెత్త సేకరణ వాహనాలు ప్రారంభం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): పారిశుద్ధ్య మెరుగు విప్లవంలో భాగంగా యలమంచిలి మున్సిపాలిటీకి స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ద్వారా వచ్చిన 13 ఆటోలను రైల్వే ఓవర్ బ్రిడ్జ్ ప్రారంభోత్సవానికి వచ్చిన రాష్ట్ర రహదారులు, భవనాల శాఖా మంత్రి దాడిశెట్టి రాజా, యలమంచిలి ఎమ్మెల్యే యువి రమణమూర్తి రాజు బెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశుద్ధ్య మెరుగు కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైసీపి జగన్ మోహన్ రెడ్డి బడ్జెట్‌లో అధిక ప్రాధాన్యతనివ్వడంతో రాష్ట్రంలో పల్లెలు, పట్టణాలు, నగరాలు సుందరంగా కనబడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పీళ్ళా రమాకుమారి, మున్సిపల్ కమిషనర్ కె.ఎస్.కొండలరావు, మాజీ డిసిసిబి చైర్మన్ యు. సుకుమార్ వర్మ, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డపు యర్రయ్యదొర, మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు, అరేపు గుప్తా కౌన్సిలర్ పిట్ట సత్తిబాబు, కిరణ్ వైసీపీ నాయకులు సేనాపతి రాము, తదితరులు పాల్గొన్నారు.

ఆకాశవాణి సీనియర్ అనౌన్సర్ డా॥ బండికి ఉమ్మిశెట్టి అవార్డ్



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చిట్టి పదాలతో లోతైన భావ వ్యక్తీకరణ ఆవిష్కరించడం డాక్టర్ బండి సత్యనారాయణ ప్రత్యేకత అని ఆకాశవాణి కార్యక్రమ విభాగ అధిపతి పీవీ రాంగోపాల్ పేర్కొన్నారు. అనంతపురం 36వ ఉమ్మిడిశెట్టి సత్యదేవి సాహితీ అవార్డును బండికి ప్రకటించిన నేపథ్యంలో శుక్రవారం ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ప్రాంగణంలో డాక్టర్ బండిని ఉచిత రీతిన అభినందించారు. కార్యనిర్వహక అధికారులు ఇందిర, సంఘమిత్ర, సుధాకర రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ రాంగోపాల్ మాట్లాడుతూ బండి సత్యనారాయణ సీనియర్ అనౌన్సర్‌గా, గ్రంథ కర్తగా, మంచి భావాలను సులువైన రీతిలో ఆవిష్కరించడంలో దిట్ట అన్నారు. మరో సీనియర్ అనౌన్సర్, కవి, రచయిత, పలు గ్రంథాల ఆవిష్కర్త, వ్యాఖ్యాత, భారతీ భూషణ రాంభట్ల నృసింహ శర్మ మాట్లాడుతూ ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపిక అవ్వడం, అందుకోవడం డాక్టర్ బండికి మాత్రమే చెల్లిందన్నారు. సత్కరించిన ఆకాశవాణి సిబ్బందికి డాక్టర్ బండి సత్య నారాయణ కృతజ్ఞతలు తెలిపిన కార్యక్రమంలో ఇతర అధికారులు టి. దిలీప్ కుమార్ రెడ్డి, ఎం. వెంకట రమణ, ప్రియాంక, జఅఙఅఎన్‌ఎస్ ప్రసాద్, శేఖరం ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వాన్ని గద్దెదించండి

ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రైతులు గిట్టుబాటు ధర అడిగితే కాల్చి చంపుతారా? రైతు, కార్మిక వ్యతిరేక కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ అన్నారు. సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు (కేంద్ర కార్మిక సంఘాల వేదిక), కేంద్ర రైతు సంఘాలు పంజాబు, హర్యానా సరిహద్దుల్లో రైతుల మీద జరిగిన కాల్పులను నిరసిస్తూ, యువరైతు శోభాకర్ సింగ్ మృతి చెందిన సందర్భంగా దేశవ్యాప్తంగా రైతు సంఘాలు బ్లాక్ డేగా ప్రకటించాయి. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం స్థానిక అంబెడ్కర్ విగ్రహం వద్ద 40రోజు సెంటర్లో ఏఐటీయూసీ, సిఐటి యు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు కోన లక్ష్మణ, సిఐ టి యు నాయకులు ఆర్ శంకర్, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, ఆర్ అప్పలరాజు మాట్లాడుతూ కేంద్ర కార్మిక సంఘాల వేదిక, కేంద్ర రైతు సంఘాల బళ్ళపాలిక యువ రైతును దారుణంగా కాల్పులు జరిపి హత్య చేయడాన్ని మరియు అనేక మంది ఇతర వ్యక్తులకు గాయాలు కలిగించడాన్ని తీవ్రంగా ఖండిస్తోంది అన్నారు. ఈ ఘోరమైన అన్యాయానికి ప్రతిస్పందనగా, సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు, రైతు సంఘాలు భారతదేశం అంతటా బ్లాక్ డేగా పాటించాలని ప్రకటించాయి.

ఖనౌరీ మరియు శంభు సరిహద్దులలో హర్యానా పోలీసులు మరియు కేంద్ర బలగాలచే క్రూరత్వాన్ని ఎదుర్కొన్న రైతులకు కేంద్ర కార్మిక సంఘాల వేదిక సంఘీభావం తెలిపినది. బల్లో గ్రామానికి చెందిన చరణ్‌జిత్ సింగ్ కుమారుడు శుభ కరన్ సింగ్ తలకు బలమైన గాయాలు తగలడంతో పాటు అనేక మంది రైతులకు కూడా గాయాలు కావడం,హక్కుల కోసం పోరాడుతున్న వారిపై అనుసరించిన అణచివేత వ్యూహాలను గుర్తుచేస్తోంది. రైతులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా ఆందోళన చేస్తున్న వారిపై లాఠీచార్జిలు, ప్లాస్టిక్ బుల్లెట్లు, టియర్ గ్యాస్ షెల్స్‌తో సహా మితిమీరిన బలప్రయోగం దారుణము. ఢిల్లీ సరిహద్దుల నుండి తమ నిరసనను శాంతియుతంగా ఎత్తివేసిన ఈ రైతులు ప్రభుత్వం నుండి న్యాయం మరియు జవాబుదారీతనం మాత్రమే కోరారు. అందువల్ల బ్లాక్ డేగా పాటించి రానున్న ఎన్నికల్లో కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి. కార్మికులు మరియు రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అణచివేత విధానాలకు వ్యతిరేకంగా సామూహిక ఆగ్రహాన్ని వ్యక్తం చేసి రైతు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని వెంటనే రానున్న ఎన్నికలలో గద్దె దించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కార్మిక, రైతు సంఘాల నాయకులు వై. ఎస్. భద్రం, దొరబాబు, కొరిబిల్లి శంకర్, రామచంద్ర రావు, చిన్ని, సత్యనారాయణ, వియ్యపు రమణ, కేంద్ర ప్రభుత్వం రైతు కార్మికుల పట్ల అప్రజాస్వామికంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.

జిల్లాలో 1897 పోలింగ్ కేంద్రాలు

విజయనగరం: జిల్లాలో మొత్తం 1897 పోలింగ్ కేంద్రాలు, రెండు కౌంటింగ్ సెంటర్ల ఏర్పాటుకు ప్రతిపాదించినట్లు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. వివిధ జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ముఖ్య కార్యనిర్వహణాధికారి ముకేష్ కుమార్ మీనా శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ఏర్పాట్లపై కలెక్టర్లతో సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ, జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు 1847 పోలింగ్ కేంద్రాలతో పాటు, సాలూరు నియోజకవర్గం పరిధిలోని మెంటాడ మండలంలో 50 పోలింగ్ కేంద్రాలు కలిపి మొత్తం 1897 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో త్రాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు, ర్యాంపులు తదితర కనీస మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రిసైడింగ్ అధికారులు, ఓపీఓలు, మైక్రో అబ్జర్వర్లను ఇప్పటికే గుర్తించి, వారి జాబితాను ఆన్‌లైన్లో నమోదు చేసినట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు కోసం లెండి ఇంజనీరింగ్ కళాశాల, సెంచూరియన్ విశ్వవిద్యాలయం భవనాలను పరిశీలించి, ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పులు, తొలగింపులకు సంబంధించి ఫారమ్ 6,7,8 ల పురోగతిని కలెక్టర్ వివరించారు.

వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా నుంచి అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, ఇఆర్ఓలు, తాశిల్దార్లు, ఎన్నికల విభాగం అధికారులు, డిటిలు పాల్గొన్నారు.

దక్షిణాదిలో తన మార్కెట్‌ను మరింతగా పెంచుకునేందుకు డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకున్న బౌల్ట్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న వేరబుల్ బ్రాండ్ అనగానే మన అందరికి గుర్తుకువచ్చేది బౌల్ట్. ఇప్పటికే ఎన్నో వినూత్నమైన ఉత్పత్తులను లాంచ్ చేసి దేశ యువతను మెప్పించింది బౌల్ట్. అయితే దక్షిణాదిలో కూడా తమ ఉనికి చాటుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంది. అందులో భాగంగానే ఇప్పుడు తాజాగా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా మార్కెట్‌లకు పంపిణీదారు అయినటువంటి డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. దీన్నిద్వారా వ్యూహాత్మక రిటైల్ విస్తరణ ప్రణాళికల్లో బౌల్ట్ సరికొత్త సంచలనాలు సృష్టించేందుకు సిద్ధమైంది. బౌల్ట్ యొక్క మార్కెటును మరింతగా దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించేందుకు డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్లు అయినటువంటి రాహుల్ మరియు ఇక్బాల్ నంసిద్ధతను వ్యక్తం చేశారు. ఇంకా చెప్పాలంటే ఆంధ్ర ప్రదేశ్ మరియు తెలంగాణలో బౌల్ట్ కోసం ప్రత్యేక భాగస్వామిగా డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ నియమించబడింది.

2023 కంటే ముందుం, BOULT భారతదేశంలో బలమైన రిటైల్ విస్తరణతో అద్భుతమైన అభివృద్ధిని నమోదు చేసింది. అందులో భాగంగా దేశవ్యాప్తంగా 5000 స్టోర్‌లను (ప్రత్యేకమైన ఫ్రాంచైజీలు) కలిగి ఉంది. అంతేకాకుండా యునైటెడ్ స్టేట్స్ మరియు యునైటెడ్ కింగడమ్‌లో ఉనికిని కలిగి ఉంది. దీనికితోడు ఇప్పుడు సరికొత్తగా గ్లోబల్ ఆఫ్‌లైన్ రిటైల్ నెట్‌వర్క్‌లో భాగంగా నేపాల్ మార్కెట్ లోకి కూడా ప్రవేశించింది. తద్వారా వ్యూహాత్మక రిటైల్ విస్తరణ ప్రణాళికల్లో మరో అడుగు ముందుకు వేసింది.

ఈ సందర్భంగా బౌల్ట్ సహ వ్యవస్థాపకుడు వరుణ్ గుప్తా మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ "డికాజో సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణల్లోకి మా విస్తరణను మరింతగా పెంచుకునేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. ఈ భాగస్వామ్యం కుదిరినందుకు చాలా ఆనందంగా ఉంది. మా ఓమ్నీ-ఛానల్ ఉనికిని మెరుగుపరచడానికి మేము నిరంతరం కృషి చేస్తూనే ఉన్నాము. మేము గ్లోబల్ మార్కెట్‌లలో ఇప్పటికే ఉన్నాం. అయినప్పటికీ మా ఉనికిక భారతదేశం అంతటా విస్తరించాలనే మా ఆకాంక్షలను ఇది సూచిస్తుంది.

ఈ సహకారం ద్వారా దక్షిణ భారతదేశంలోని డైనమిక్ మార్కెట్‌కి మా అత్యాధునిక సాంకేతిక ఉత్పత్తులు అందించడంలో మా ఉమ్మడి నిబద్ధతను నొక్కి చెబుతుంది. డికాజో సొల్యూషన్స్‌కు ఉన్న విస్తృతమైన నెట్‌వర్క్ మరియు వారికున్న అంకితభావం మా ఉత్పత్తులను మరింతగా వినియోగదారులకు చేరువ అవుతుందని మేం భావిస్తున్నాం అని అన్నారు ఆయన.

"2024 కోసం మా లక్ష్యం ఏంటంటే బౌల్ట్ ఉత్పత్తులను మా అంతర్జాతీయ రిటైల్ విస్తరణ ప్రణాళికల ద్వారా దేశంలోని ప్రతి మూలకు చేరుకునేలా చేయడం. మా ఈ-కామర్స్ కొనుగోళ్లు ద్వారా 2023లో మేం గణనీయమైన ప్రోత్సాహాన్ని అందుకున్నాం. 2024 మొదటి త్రైమాసికానికి మేం భారతదేశంలో 15% మార్కెట్ వాటాను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. ఇప్పుడు డికాజోతో భాగస్వామ్యం కుదుర్చుకోవడం ద్వారా ఈ లక్ష్యాన్ని మరింతగా ముందుకు తీసుకెళ్లగలమనే నమ్మకం మాకుంది "అని అన్నారు.

ఆచార్య కృష్ణమోహన్‌కి జాతీయ పురస్కారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రవిశ్వవిద్యాల యం ఎస్‌డి ఆచార్య వి.కృష్ణమోహన్‌కి జాతీయ స్థాయిలో పురస్కారం లభించింది. హిందుస్థాన్ టైమ్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో 2023 సంవత్సరానికి టాప్ 10 ప్రొఫెసర్స్ "పేపింగ్ మైండ్స్ ఇన్ ఇండియా పురస్కారంతో సత్కరించింది. దేశ వ్యాప్తంగా 10 మంది ఆచార్యులను ఎంపిక చేసి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద్ రెడ్డి తన కార్యాలయంలో ఆచార్య కృష్ణమోహన్‌ని అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.నమత, రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు. గతంలో ఆచార్య కృష్ణమోహన్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును, జాతీయ స్థాయిలో రిజిస్ట్రార్ ఆఫ్ ది ఇయర్ అవార్డు, ఏయూ నుంచి బెస్ట్ రీసెర్చర్ అవార్డు, ఉగాది పురస్కారం వంటి ప్రతిష్ఠాత్మక పురస్కారాలను అందుకున్నారు.

పంచాంగం

శనివారం 24-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

తిథి	: ప. పూర్ణిమ సా. 05.02
నక్షత్రం	: మఖ రా. 09.40
వర్జ్యం	: రా. 08.28 ల 10.14

జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్ కార్యక్రమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు జిల్లా ఎస్పీ కె.వి. మురళీకృష్ణ జిల్లా పోలీసు కార్యాలయంలో వినతులు స్వీకరించేందుకు శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. గ్రీవెన్స్ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది జిల్లా పోలీసు కార్యాలయం నందు హాజరు అయి, వారి యొక్క అనారోగ్య, ఉద్యోగ, వ్యక్తిగత సమస్యలను విన్నవించుకోగా, ఎస్పీ వారి విన్నపములను పరిశీలించి, సానుకూలంగా స్పందించి, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

శ్రీ నల్ల మోతమ్మ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన పరుచూరి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌చార్జ్ పరుచూరి భాస్కరరావు అనకాపల్లి మండలం బీఆర్టీ కాలనీ శ్రీ నల్లమారమ్మతల్లి మహోత్సవం పోస్టర్లను ఆలయ కమిటీ ప్రతినిధుల సమక్షంలో ఆవిష్కరించారు. అనంతరం కొత్తూరు పంచాయతీ రామాపురం నల్లమారమ్మ తల్లి గుడిని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న రత్నాకర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలోని శ్రీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి దేవస్థానంలో శ్రీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ప్రతిష్ఠాపన జరిగి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరుగుతున్న శత జయంతి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం విశాఖ జిల్లా తెదేపా మాజీ అధ్యక్షులు దాడి రత్నాకర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు రత్నాకర్‌ని సాదరంగా ఆహ్వానించి శాలువతో ఘనంగా సత్కరించారు. అమ్మవారి తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని రత్నాకర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అధ్యక్షులు, కార్యదర్శులు కొరుప్రోలు జగదీశ్వరరావు, బిళ్లపాటి కృష్ణకుమార్, శ్రీధరాల సోమరాజు, పుప్పల రఘురాం జవహర్, నుదురుపాటి తాతాజి, కొత్త గోపాలకృష్ణ, గ్రంధి లక్ష్మణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

శంకర్ ఫౌండేషన్ డాక్టర్ శ్రీకాంత్‌కు డాక్టర్ బాలచంద్ర గోల్డ్ మెడల్ బహూకరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నాసిక్‌లోని మహారాష్ట్ర యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ 23వ స్నాతకోత్సవ వేడుకలో M.S (నేత్ర వైద్యం)లో మొదటి స్థానంలో నిలిచినందుకు విశాఖపట్నం, నాయుడు తోటలోని శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ కన్సల్టెంట్ డాక్టర్ శ్రీకాంత్ శతగోపం "డా॥ ఆర్‌వి బాలచంద్ర గోల్డ్ మెడల్" అందుకున్నారు.

కె.రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ & ఆపరేషన్స్), శంకర్ ఫౌండేషన్ మరియు వైద్యులు డాక్టర్ శ్రీకాంత్‌ను అభినందిస్తూ అతని కృషి మరియు అంకితభావం ఈ విద్యాపరమైన గుర్తింపుకు దోహదపడ్డాయిని తెలిపారు.

నాసిక్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర యూనివర్శిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్ వైస్ ఛాన్సలర్ లెఫ్టినెంట్ జనరల్ మాధురీ కనిట్కర్ (రిటైర్డ్) చేతుల మీదుగా డాక్టర్ శ్రీకాంత్ గోల్డ్ మెడల్ అందుకున్నారు.

డాక్టర్ శ్రీకాంత్ విజయనగరంలోని మహారాజా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నుండి MBBS పట్టభద్రుడయ్యారు. 2019-22లో పూణేలోని ఆర్మ్డ్ ఫోర్సెస్ మెడికల్ కాలేజ్ నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్ పొందారు.

విశాఖ సమాచారమ్

శనివారం 24-02-2024

ఆహ్లాదంగా ఉండాలి

జీవితంలో ఎంతో కొంత ఆహ్లాదం ఉండాలి. అలా అనుకోవడం తప్పా అన్నది ప్రశ్న. ఆ ఆనందమో ఆహ్లాదమో ఎలా అనుభవిస్తున్నామన్నది చర్చనీయ అంశం. దీనికి రెండు సమాధానాలు. ఒకటి, అందరూ ఆమోదించిన రీతిలో ఆనందంగా గడపడం. రెండోది, ఎవరు ఏమనుకున్నా పర్వాలేదు అనుకుని ముందుకెళ్ళడం. అయినా కొంతమంది ఏ విధంగానూ అడుగు కదపలేరు. ఈ విధమైన ఆలోచనా సరళి ఉండటం ఏమీ కొత్తకాదు. ఎందుకంటే ఏది తప్పో అది కళ్ళముందు కనపడుతున్నా, ఇంకోపక్క కోరిక అనేది ఉంటుంది. అది ఎక్కడికీ పోదు. దాన్ని అణుచుకున్నా అది కేవలం తాత్కాలికమే. అలా అణచిపెట్టుకుంటే ఆ ఆలోచన బలపడుతుందే తప్ప తరగదు. మనం మనసును, శరీరాన్ని బకటిగా చూస్తాం. నిజానికి ఆ రెండూ వేరు వేరు. ధర్మ విరుద్ధమైన పని అయినా దాన్ని చెయ్యమని ప్రోత్సహించేది శరీరం. ఎందుకంటే అది రుచులను కోరుతుంది. కొత్త అనుభవాలు పొందాలని తహతహలాడుతుంది. నిజానికి ఈ తపనను నిగ్రహించుకోవడం అంత సులభమైన పని కాదు. మరోవిధంగా చెప్పాలంటే ఇష్టానికి- ధర్మానికి మధ్య ఉన్న (నిజమైన) ఘర్షణే అంతర్యుద్ధం. ఈ విధమైన మనస్తత్వం నుంచి సరైన మార్గంలో మహాపురుషుల జీవితాలు ఆదర్శంగా తీసుకుని ముందుకెళ్ళేవారు కొంతమంది. మన పురాణ, ఇతిహాసాల్లోని పాత్రల జీవితాలనుంచి ప్రేరణ పొందేవారు ఇంకొంతమంది. ఇలాంటివారు తాము చేసిన ధర్మవిరుద్ధమైన పనులను తాము చదివిన, విన్న పురాణ పాత్రలు ఎలా ప్రవర్తించాయో వాటిని ఉదాహరణగా చూపి తమ పనులను సమర్థించుకుంటూరు. త్యాగరాజ స్వామి కీర్తన ఉండనే ఉంది- 'ఎంత నేర్చినా ఎంత చూసినా ఎంతవారలయిన కాంత దాసులే...'

మనిషిని చెడు మార్గంలో తీసుకువెళ్లే కారణాలు- కాంత, కనకం (బంగారం). అరిషడ్వర్గాలుగా చెప్పే కామ, క్రోధ, లోభ, మోహ, మద మాత్సర్యాలు వీటికి మానసపుత్రులే. ఉన్న సంపద చాలకపోవడం, లేని వస్తువు కావాలనుకోవడం వల్లనే అసలు సమస్య మొదలవుతుంది. ఇక్కడ 'వస్తువు' అంటే అది ఒక వ్యక్తి తాలూకు ఆర్థిక, సామాజిక స్థితి కావచ్చు. లేక స్త్రీ వ్యామోహం కావచ్చు. అందుకని ఎప్పుడు ఒక వ్యక్తిలో అంతర్మథనం మొదలవుతుందో ఆ నిమిషంలో ఆ వ్యక్తి- స్త్రీ కావచ్చు, పురుషుడు కావచ్చు. తాము ఇప్పటివరకు సమాజంలో గౌరవంగా బతికాం, ఈ కాస్త ఆనందం కోసం దిగజారి ప్రవర్తించాలా అని ఆలోచిస్తే, ఆ మనిషిలో మార్పు వచ్చి తీరుతుంది. కొంతమంది లోకనిందకు భయపడి అయినా ధర్మాచరణ కొనసాగిస్తారు.

కోరిక ఉండటం తప్పుకాదు. కానీ ఆ కోరిక తీరితే జరగబోయే పరిణామాలు ఎలా ఉంటాయని ఆలోచించడం ముఖ్యం. కోరిక ధర్మ సమ్మతమైనదేనా కాదా అన్నది రెండో ప్రశ్న. మూడోది- ఏదో ఒకరకంగా ఆ కోరిక తీరితే దానిద్వారా వచ్చే ఆనందం ఏమిటి? అసలు ఆ వ్యక్తి ఇప్పుడు ఉన్న స్థితిలో ఆనందంగా లేదా? ఏదైనా తీరని వాంఛలతో బాధపడుతున్నాడా లేదా ఉన్నదానితో తృప్తిపడలేడా అనేది చర్చనీయాంశం. ఆ విధంగా మనోవిశ్లేషణ చేసుకుని ఆ కోరిక తీరడానికి కొంత ప్రయత్నం చేసినా, తప్పు తెలుసుకుని ఆ క్షణం నుంచి ప్రయత్నాలు విరమించుకుని యథాస్థితికి వచ్చినా- అతడు ఇంద్రియ నిగ్రహం కలవాడనే చెప్పాలి. అలా కాకుండా ఎంత ఖర్చయినా, ఏమి జరిగినా, తనకు అపవాదు వచ్చినా సరే, తన కోరిక తీరడమే ముఖ్యం అనుకున్నవారు ఆ పక్రమార్గంలో ముందుకుసాగి, చివరకు అథోగతి పాలయ్యారని చరిత్ర మనకు చెబుతున్న సత్యం. ఇలా ధర్మం ఏమిటో తెలిసినా అధర్మంవైపే ముందుకెళ్ళి నాశనమైనవారు- దుర్యోధనుడు, రావణాసురుడు.

ఆత్మ న్యూనత భావానికి లోనుకావడం తప్పే, అహంకారం ఉండటమూ తప్పే. తన మీద తనకు ఆత్మవిశ్వాసం తగినంత ఉండటం తప్పుకాదని పెద్దలు చెబుతారు. ఈ ఆత్మవిశ్వాసం, అహంకారానికి దారి తీయనంతవరకు ఆ మనిషికి ఎదురు ఉండదు. ఎప్పుడైతే తనను మించినవాడు లేడనుకుంటాడో, ఆ క్షణంలోనే, అతణ్ని అన్ని విషయాల్లో అధిగమించిన వాడు తారసపడతాడు. ఇది సత్యం. ఈ విధంగా జీవితం భగవంతుడిచ్చిన వరం అనుకుని నువ్వు ఉన్నంత వరకు దీన్ని గట్టిగా పట్టుకో, ధర్మబద్ధంగా ప్రవర్తించి గొప్పవాడనిపించుకో. నలుగురితో స్నేహంగా ఉండు. నీవు ఉన్నా లేకపోయినా ఈ కాలచక్రం ఆగదని గుర్తుంచుకోవడం తెలివైనవారి లక్షణం. నువ్వు లేకపోయినా నువ్వు మంచివాడివని ఈ లోకం అనుకునేలా జీవించు. అందులోనే ఉంది ఆ వ్యక్తి జీవిత సాఫల్యం.

భారత్ మాతా కీ జై
సత్యం శివం సుందరం, గమ్యం చందాలు
నాణ్యతలేని సరుకులు కలవు మా వద్దకే.
www.indianrailways.gov.in వద్దకు రండి మీకా కావలసినవి.

మహిళలకు ఈ-టెండరు నోటీసు నెం. 6/2024
టెండరు సంఖ్య:సమాచార/జడబీఎం/05/2024
తేదీ. 22.02.2024

భారత రాష్ట్రపతి తరుపున దిగువ పనులకు నోటీసు వారు టెండరు తెలిపిన పనులను ఎడుగుగాన సూచించబడిన తేదీలలో గం. 15.00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానించుచున్నాము.

1. టెండరు నెం. : ఈ-05-మార్చి-2024 పని పేరు : విజయవాడ డివిజన్- జడబీఎం- జబీఎన్ సెక్షన్ : సీనియర్ డివిజన్/మార్చి/జడబీఎం పరిధిలో ఎలిమినేట్ ఎఓఎల్ నుండి డివిజనుపై యందు ప్రతిపాదిత సిస్టీ లరియర్ ట్రాక్ మెయింటెనెన్స్ పనులు మరియు ఇతర సృజనాత్మక ట్రాక్ పనులు. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు) టెండరు విలువ: (రూ) 6,08,19,858/- ధరావతు (రూ) 4,54,100/- మూసివేయు తేదీ : 11/03/2024

2. టెండరు నెం. : ఈ-06-మార్చి-2024 పని పేరు : విజయవాడ డివిజన్- జడబీఎం- జబీఎన్ సెక్షన్ : సీనియర్ డివిజన్/మార్చి/జడబీఎం పరిధిలో ఎలిమినేట్ ఎఓఎల్ నుండి డివిజనుపై యందు ప్రతిపాదిత సిస్టీ లరియర్ ట్రాక్ మెయింటెనెన్స్ పనులు మరియు ఇతర సృజనాత్మక ట్రాక్ పనులు. పూర్తి చేయు కాలం : 12 (పన్నెండు) టెండరు విలువ: (రూ) 5,81,71,559/- ధరావతు (రూ) 4,40,900/- మూసివేయు తేదీ : 11/03/2024

1. టెండర్లు పంపవలసిన పై పేర్కొన్న పనులకు మూసివేయు తేదీకి ముందు కోట్ చేసిన ధరలను మాన్యులు చేయబడినవి తెలుసుకొనుటకు కొరకు మా వెబ్సైట్ "www.ireps.gov.in" సందర్శించగలరని మీకు సూచించడమైనది

డివిజనల్ రైల్వే మేనేజర్,
(సమాచార), విజయవాడ

ఈ-టెండరు నోటీసు నెం.31-డివిసీఈ-జబీఎన్-జబీఎల్ తేదీ. 22.02.2024

భారత సంవత్సర చేసిన దాదు దగుడు తెలిపిన పనులు కొరకు 15.03.2024 గం. 15:00 వరకు ఈ-టెండర్లు ఆహ్వానిస్తున్నాము.

టెండరు నెం: 66 ఎబ్లిక్ : డివిసీఈ/జబీఎన్/జబీఎల్ పని పేరు : జబీఎల్- మీరుకి : మీరుకి పనులను (ఎలిమినేట్ ఇయర్) గూడ్సు షెడ్డు వద్ద కొనసాగుతుంటు అభివృద్ధి పనులు. అంచనా విలువ రూలర్లు: (రూ) 7,17,15,130.73/- ధరావతు రూలర్లు: (రూ) 5,08,600.00/-

1. ఈ-ఇష్టు ఆర్డర్లకు ద్వారా సమర్పించుటకు చివరి తేదీ : 15-03-2024 గం. 15.30 వరకు పూర్తి వివరములు కొరకు మా వెబ్సైట్ www.ireps.gov.in సందర్శించండి.
2. ఏప్రిల్ తదుపరి సమాచారం/పనులకు మా ఈ వెబ్సైట్ www.ireps.gov.in ద్వారా తెలుపబడుతుంది.

డివిసనల్ మేనేజర్ (సి) తేదీ
గుంటూరు

A0230

టెండరు పనులకు/సరఫరాలు/ లిలంధరణలు, మరియు టెండరు కాపీలు మా వెబ్సైట్ నందు కొరకు వెబ్సైట్ www.ireps.gov.in ద్వారా http://www.scr.indianrailways.gov.in మీ సందర్శించండి.

విమ్స్‌లో సిబిఆర్ఎన్ మెడికల్ మేనేజ్మెంట్ సెంటర్ ఏర్పాటుకు పరిశీలన

ఆస్పత్రి పరిసరాలపై సంతృప్తి వ్యక్తం చేసిన సీనియర్ రీజినల్ డైరెక్టర్ డాక్టర్ ఎం.అనురాధ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ నందు కేంద్ర ప్రభుత్వం సెకండరీ లెవెల్ కెమికల్ బయోలాజికల్ రేడిలాజికల్ అండ్ న్యూక్లియర్ (సిబిఆర్ఎన్) మెడికల్ మేనేజ్మెంట్ సెంటర్‌ను ఏర్పాటు చేసేందుకు పరిసరాలు సంతృప్తికరంగా ఉన్నాయని కేంద్ర ప్రభుత్వ ఆరోగ్యశాఖ సీనియర్ రీజినల్ డైరెక్టర్ ఎం.అనురాధ అన్నారు. ఈ సెంటరు ఏర్పాటుకు మౌలిక సదుపాయాలు, స్థల పరిశీల నిమిత్తం శుక్రవారం కమిటీ సభ్యులు ఆస్పత్రిని సందర్శించింది.

ఆసుపత్రిలోని 12వ బ్లాక్‌లో ఉన్న స్పైనల్ రిహాబిలిటేషన్ సెంటర్, బ్లడ్ బ్యాంకు, క్యాజువాలిటీ, వార్డులను కమిటీ సభ్యులు పరిశీలించారు. అనంతరం సెంటర్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని పరిశీలించారు. కమిటీ సభ్యులకు విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె.రాంబాబు విమ్స్ ఆస్పత్రిలో ఉన్న మౌలిక వసతుల గురించి వివరించారు. ఆసుపత్రి వాతావరణం, మౌలిక వసతులు పై కమిటీ సభ్యులు సంతృప్తిని వ్యక్తం చేశారు. అతి త్వరలోనే విమ్స్ ఆసుపత్రి నందు సిబిఆర్ఎన్ మెడికల్ మేనేజ్మెంట్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే జామ్ ద్వారా సెంట్రల్ రిజిస్ట్రర్ మేనేజ్మెంట్ సెల్ సీనియర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యోగేష్, చీఫ్ ఇంజినీర్ కె. రాజేష్, డిప్యూటీ ఆర్కిటెక్ట్‌లు ఇమ్రాన్ ఖాన్, సచిన్ మహేంద్రలు సలహాలు, సూచనలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ ఎం ఓ డాక్టర్ శ్యాం కుమార్, స్టేట్ కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ అండ్ వెల్ఫేర్ ఎస్ ఎన్ ఓ డాక్టర్ మోహన్ కృష్ణ, విమ్స్ పరిపాలన అధికారి షేక్ భాజిత్, అనస్థీషియా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఫీల్ గుడ్ మూవీ సిద్దార్థ్ రాయ్ ప్రేక్షకుల నుంచి విశేష స్పందన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ రాదా దామోదర స్టూడియో బ్యానర్లో విహాన్ & విహాన్ క్రియేషన్స్ యంగ్ హీరో దీపక్ సరోజ్ హీరోగా, తన్వి నెగి హీరోయిన్‌గా, యశస్వి దర్శకత్వంలో సిద్దార్థ్ రాయ్ చిత్రం విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ విశాఖలో సందడి చేశారు.

హీరో హీరోయిన్ దర్శకుడు ప్రేక్షకుల మధ్య న్యూ కాలనీ శ్రీ కన్య సినిమా హాల్లో శుక్రవారం ఉదయం ఆట చిత్రాన్ని తిలకించారు.

ఈ సందర్భంగా హీరో దీపక్ సరోజ్ మీడియాతో మాట్లాడారు. ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునే రీతిలో వుంది అన్నారు. ఒక అర్జున్ రెడ్డి, ఒక యానిమల్ సినిమాతో పోలుస్తున్నారు. తనలో వున్న నటన ప్రదర్శించే పాత్ర దొరికనందుకు సంతోషంగా ఉందని అన్నారు. తొలిరోజే సినిమాకు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది అన్నారు. విజయ వాడ, గుంటూరు తదితర అన్ని ప్రాంతాల నుంచి ప్రేక్షకుల ఫీడ్ బ్యాక్ పాజిటివ్ గా రావడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. మొదటి కాపీ చూసిన తరువాత మా నమ్మకం నిజమైంది అన్నారు. హీరోయిన్ తన్వి నెగి మాట్లాడుతూ, ప్రేక్షకుల మధ్య సినిమా చూడడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. తాను సినిమాలు చేయడం మానను అని పేర్కొన్నారు.

హీరో తల్లి, వైసీపీ నాయకురాలు పీడాడ రమణ కుమారి మాట్లాడుతూ, మొదట్లో ఈ సినిమా కి స్పందన ఎలా వుంటుందో అని భయ పడ్డాము. కానీ, తొలి రోజే సినిమాకి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన రావడం సంతోషకరంగా వుంది అన్నారు. కథ, కథనం దర్శకత్వం బాగున్నాయి అన్నారు. పాటలు కూడా బాగున్నాయి అన్నారు. తన కుమారుడు 48 సినిమాలలో చైల్డ్ ఆర్టిస్ట్‌గా నటించాడు అని గుర్తు చేశారు. ప్రతి మనిషిలో ఉండే పాత్ర ఇందులో కనిపిస్తుంది అన్నారు.

పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి సత్వర చర్యలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పెండింగ్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించి మరింత పారదర్శకమైన ఓటర్ల జాబితాను రూపొందిస్తున్నామని, సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామని, అన్ని రకాలుగా సంసిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఏర్పాట్లు దాదాపు పూర్తయ్యాయని, అన్ని స్థాయిల్లో అవసరమైన సిబ్బంది కేటాయింపులు కూడా జరిగిపోయాయని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనాకు జిల్లా కలెక్టర్ వివరించారు.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా విజయవాడ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం సాయంత్రం సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ

మందిరం నుంచి జిల్లా కలెక్టర్ డా॥ ఎ.మల్లికార్జున, జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, అర్వీలు, ఈఆర్వీలు కాన్ఫరెన్స్ పాల్గొన్నారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 1941 కేంద్రాల్లో ఫర్నీచర్, లైటింగ్, ర్యాంపులు, టాయిలెట్స్, తాగునీరు వంటి కనీస వసతులను కల్పించామని పేర్కొన్నారు. ఇప్పటి వరకు 6,7,8 ఫారాలు 60,437 రాగా వాటిలో కొన్ని పరిశీలించి ఆమోదించిన పిదప 33,377 ఫారాలు పెండింగ్లో ఉన్నాయని వెల్లడించారు. వారంలోగా పరిష్కార చర్యలు చేపడతామని తెలిపారు. పోలింగ్ ప్రక్రియకు అవసరమైన అధికారులను, సిబ్బందిని ఆయా కేంద్రాల అవసరాలను పరిగణనలోకి తీసుకొని కేటాయించామని పేర్కొన్నారు.

సీఈవోతో సమావేశం అనంతరం జిల్లా కలెక్టర్ స్థానిక అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. వారంలోగా అన్ని రకాల ఫారాల పెండింగ్ పనులను శతశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. పోలింగ్ బూత్ ప్రకారం ఓటర్ల జాబితాను పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలన్నారు. రాజకీయ పార్టీల నుంచి వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, రెవెన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్, ఆర్.వీ. డి.అఖిల, ఈఆర్వీలు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకెప్పుడూ అండగా ఉంటా : విజయ్ కుమార్

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మండలంలో షేక్ ఆలీ పాలెం గ్రామానికి చెందిన సీనియర్ జన సైనికుడు ప్రగడ ఆనంద్ ఇటీవల అనారోగ్య కారణంగా విశాఖపట్నం నగరం కింగ్ చార్జ్ హాస్పిటల్ లో చేరిన సంగతి తెలిసిందే. శుక్రవారం నాడు జనసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి, యలమంచిలి నియోజకవర్గం విజయ్ కుమార్ కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న ఆనంద్ ని పరామర్శించి, తాను అండగా ఉంటానని, మానసికంగా ధైర్యంగా ఉండాలన్నారు.

డిజిటల్ గ్రంధాలయానికి శంకుస్థాపన చేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం కొత్తూరు గ్రామ పంచాయితీ పరిధిలో జాతీయ రహదారికి అనుకుని సుమారు 8సెంట్లు స్థలంలో 89 లక్షల రూపాయిల అంచనాతో నిర్మించనున్న సూతన డిజిటల్ గ్రంధాలయ భవనానికి మంత్రి గుడివాడ అమర్నాథ్, ఫైర్మన్ కొండా రాజేష్ శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి సమస్యలకర్త మలసాల భరత్, వాటర్ రిసోర్స్ ఫైర్మన్ దిలీప్ కుమార్, ఎంపీపీ గొర్లి సూరిబాబు, యువజన కార్యదర్శి యస్వంత్, జానకిరామ్, అనకాపల్లి డి.ఈ, గ్రంధాలయ సంస్థ కార్యదర్శి సిహెచ్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25వ తేదీన జరిగే గ్రూప్ 2, స్క్రీనింగ్ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్) వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో ఈనెల 25 ఆదివారం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకులి ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఫిబ్రవరి, 25వ తేదీన జరిగే గ్రూప్ 2, స్క్రీనింగ్ టెస్ట్(ఆబ్జెక్టివ్ టైప్) వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ కె.వి మురళీకృష్ణ తెలిపారు.

అనకాపల్లి జిల్లాలో మొత్తం 33 సెంటర్‌లలో 10,627 మంది అభ్యర్థులు పరీక్ష రాయునున్నారు.

ఉదయం 9.30 గంటల నుండి వ్రాత పరీక్ష రాసే సెంటర్ లకు అభ్యర్థులను అనుమతిస్తారు. ఉదయం 10.15 గంటలకే ఒక నిమిషం దాటినా అభ్యర్థులను వ్రాత పరీక్షకు అనుమతించరు. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావాలన్నారు. అభ్యర్థులు వెంట తెచ్చుకునే ఎలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాలి. వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ లో సూచించే నియమ నిబంధనలు పాటించాలి. సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్

గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవు.

పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేయవలెను. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధం. అనకాపల్లి, చోడవరం, మాకవరపాలెం మరియు నర్సీపట్నం మండలాలలో గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థుల సౌకర్యార్థం పోలీస్ హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయడం జరిగింది.

ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవడం జరిగింది. అభ్యర్థులకు ముఖ్య గమనికపరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఒరిజినల్ గవర్నమెంట్ అప్రూవ్డ్ ఐడి కార్డ్‌తో మాత్రమే అనుమతించబడును.

మంచినీటి సదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగింది. బ్యాగులు కానీ, మొబైల్ ఫోన్స్, ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు కానీ పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవు. వాటికి పూర్తి బాధ్యత అభ్యర్థులదని తెలియజేయుచున్నాము.

అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్ కి మరియు చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫైర్ మీన్స్) యాక్ట్, 1997 అను చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయన్నారు.

నేడు మంచినీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): మున్సిపాలిటీలో త్రాగునీటి సరఫరాకు సంబంధించిన సొముదేవుపల్లిలో ప్రధాన నీటి సరఫరా పంపు పెనుగొల్లు ధర్మవరం వద్ద మరమత్తులుకు గురైనందున నీటి పంపింగు జరగకపోవడం వలన శనివారం పాతవీధి, తులసినగర్, ఓరుగంటివారి వీధి, రంగవారి వీధి, ఉలకోటేట, ఎన్. సి. కాలనీ, కాకివాని వీధి, భావనరుషి గుడి వీధి, ధర్మవరం, కొర్రుపేట, గాంధీనగర్, కొత్తపేట,మిలట్రీ కాలనీ, యానాది కాలని, నెహ్రూనగర్, ద్వారకా నగర్, పైర్ ఆఫీసు కాలని, ఏ.యస్.ఆర్ కాలని, రాంనగర్, ఎన్.టి.ఆర్ కాలని ఇలా 4 నుంచి 19 వార్డులకు నీటి సరఫరా జరగదని మున్సిపల్ ఇంజనీర్ అధికారి తెలిపారు. పైన తెలిపిన వార్డులలో ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేయనున్నారు.

వంటగదిని ఆరోగ్యంగా ఉంచండి

కిచెన్ ప్లాట్‌ఫామ్, స్టౌ, సింక్ ఇలా మనం వంట చేసే క్రమంలో ఎంత తరచుగా వీటిని ఉపయోగిస్తామో అంతే శ్రద్ధగా వీటిని శుభ్రం చేయాల్సి ఉంటుంది.

కిచెన్ ప్లాట్‌ఫామ్, స్టౌ వంటివి రోజూ నీళ్లు, డిటర్జెంట్‌తో శుభ్రం చేయాలి, దీనికోసం సాధారణంగా అంట్లు తోమే సబ్బు-పీచును ఉపయోగించవచ్చు. ఆహారం పండిన ప్రతిసారీ ప్లాట్‌ఫామ్, స్టౌ శుభ్రంగా తడిబట్టతో తుడుచుకోవాలి. ఇక ఆ రోజుకు వంట పూర్తైందనుకున్నప్పుడు నీళ్ళు, సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. ప్రతి సారీ నీరు పోసి కడగడం వలన స్టౌ త్వరగా తుప్పు పట్టి పాడౌతుంది. మరియు గ్యాస్ బర్నర్స్‌లోకి పారపాటున నీళ్ళు పడితే మంట సరిగా రాదు. కాబట్టి జాగ్రత్తగా కడగాలి. వంట కోసం వాడిన పాత్రలన్నీ ప్రతిసారీ సబ్బు, నీటితో కడగాలి, తద్వారా వాటికున్న ఆహార పదార్థాల వాసన పోతుంది. మూలమూలల్లోనూ శుభ్రం చేయాలి. లేకపోతే తడి ఉండిపోయి బొద్దింకలు, ఇతర పురుగులు చేరే ప్రమాదం ఉంది.

కాయగూరలు కట్ చేసుకోవడానికి ఉపయోగించే చాపింగ్ బోర్డును, కత్తుల్ని వాడిన ప్రతిసారీ శుభ్రంగా కడిగేయాలి. అలాగే కాయగూరలకు, మాంసాహారానికి వేర్వేరు కటింగ్ బోర్డులు, కత్తులు వాడడం ఉత్తమం. ఎక్కడైతే కాయగూరలు కట్ చేశామా పని పూర్తయిన వెంటనే ఆ ప్రదేశాన్ని శుభ్రం చేయాలి. లేదంటే అక్కడున్న తేమ, కాయగూరల అవశేషాలు వాతావరణంలో ఉన్న బ్యాక్టీరియా, వైరస్, ఇతర క్రిములిత్వరగా ఆకర్షిస్తాయి.

స్టౌ మీద పడిన నూనె మరకలను తొలగించడానికి, కిచెన్ ప్లాట్‌ఫామ్ శుభ్రం చేయడానికి యాంటీ బ్యాక్టీరియల్ వైప్స్‌ని ఉపయోగించచ్చు. తరచూ వాడే రిఫ్రిజిరేటర్, ఒవెన్ వంటి వస్తువులను వారానికోసారైనా క్రిమి సంహారక ద్రావణాలతో శుభ్రం చేయాలి. కిచెన్ అంటే డైనింగ్ టేబుల్ కూడా అదే కోవలోకి వస్తుంది. డైనింగ్ టేబుల్‌ని ఉపయోగించిన ప్రతిసారీ క్రిమి సంహారక ద్రావణాలతో శుభ్రం చేయాలి. లేదంటే ఆహారపు అవశేషాలు దానిపైనే ఉండిపోయి వాతావరణంలోని క్రిములిత్వరగా ఆకర్షించే అవకాశం ఉంటుంది.

ఇక మాంసాహారం కడిగిన తర్వాత సింక్ లేదా ఆ ప్రదేశాన్ని సోప్ వాటర్‌తో ఒకసారి, ఆపై క్రిమి సంహారక ద్రావణంతో మరోసారి శుభ్రం చేసుకుంటే అటు దుర్వాసన రాకుండా ఉంటుంది - ఇటు ఆ ప్రదేశంలో వైరస్, బ్యాక్టీరియాలు వృద్ధి చెందకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే పని పూర్తయ్యాక చేతుల్ని సబ్బుతో శుభ్రంగా కడుక్కున్న తర్వాతే ఇతర వస్తువుల్ని తాకాలన్న నియమాన్ని పెట్టుకోండి. దీనివలన మీ చేతికి ఉన్న వాసన ఇతర వస్తువులకు అంటుకోకుండా ఉంటుంది.

వంట కోసం మనం ఉపయోగించిన పాత్రలు, గిన్నెలు వంటివి సింక్‌లో పడేసి ఏ సాయంత్రమో లేదంటే మరునాడు ఉదయమో కడిగేసుకుంటాం. కానీ అలాంటి పాత్రల్లో ఉండే వ్యర్థాలు, జిడ్డుదనం, తేమ కారణంగా వాటి వాడకం పూర్తయిన రెండు గంటల తర్వాత బ్యాక్టీరియా, వైరస్‌లు వృద్ధి చెందడం ప్రారంభమవుతుంది. కాబట్టి రెండు గంటల్లోపే వాటిని కడిగేసుకోవడం ఉత్తమం. ఆరేంత వరకు ఇలా ఎప్పటికప్పుడు పాత్రల్ని శుభ్రం చేసుకోవడం వల్ల శ్రమ తగ్గుతుంది ఆరోగ్యంగానూ ఉండచ్చు. అలాగే ఈ పాత్రల్ని పూర్తిగా ఆరబెట్టడమూ ముఖ్యమే. అలా పూర్తిగా ఆరకుండా తడిగా లేదా నీటితో ఉన్న పాత్రల్ని కబోర్డ్‌లో పెట్టడం వలన కిచెన్‌లో బొద్దింకలు ఉత్పత్తి పెరిగిపోతుంది. అందువలన వీలైతే పాత్రలను బట్టతో తుడవడమో లేదా పూర్తిగా ఆరేంత వరకు సర్దకుండా ఉంచడం వలన మన కిచెన్ చాలా ఆరోగ్యకరమైన ప్రదేశంగా ఉంటుంది.

గిన్నెలకు పట్టిన నూనె జిడ్డును శ్రమలేకుండా వదిలించుకోండి

స్టీలు గిన్నెలు శుభ్రంగా ఉన్నప్పుడు తళతళ లాడుతూ ఎంత మంచి లుకిని ఇస్తాయో వాటి మీద గీతలు పడినా లేదా వాటిని సరిగ్గా శుభ్రం చేయకపోయినా పాత వాటిలా కనిపిస్తాయి. ముఖ్యంగా మనం రోజువారీ ఉపయోగించే స్టీలు గిన్నెలను శుభ్రం చేసే విషయంలో మరింత జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వాటిని శుభ్రం చేయడమే కాకుండా కొత్తవాటిలా మెరిసించేందుకు ఉపకరించే కొన్ని చిట్కాలు

గోరువెచ్చని సోప్‌వాటర్‌తో - రోజువారీ ఉపయోగించే స్టీల్ పాత్రలను శుభ్రం చేసేందుకు కూడా ఓ పద్ధతి ఉంది. దీని ప్రకారం ముందుగా చల్లని నీళ్లతో ఆ పాత్రపై ఎలాంటి పదార్థాలు లేకుండా పైపైన కడిగేయాలి. తర్వాత మెత్తని స్పాంజ్‌తో గోరువెచ్చని నీళ్లలో కలిపిన సోప్ మిశ్రమాన్ని ఉపయోగించి శుభ్రం చేసుకోవాలి. ఒకవేళ స్టీల్‌పాత్రలపై ఏవైనా పదార్థాలు గట్టిగా అంటిపెట్టుకొని ఉంటే వాటిని తొలగించేందుకు స్టీల్ లేదా బరన్ స్క్రబ్‌ను ఉపయోగించకూడదు. ఇందుకు నైలాన్ స్క్రబ్‌ని మాత్రమే ఉపయోగించాలి. ఫలితంగా పాత్రలపై ఎలాంటి గీతలు పడకుండా జాగ్రత్తపడచ్చు. అలాగే స్టీల్ గిన్నెలను శుభ్రం చేసిన తర్వాత వాటిని మెత్తని వస్త్రంతో తుడుచుకొని కాసేపు ఆరబెట్టాలి. ఇలా చేయడం వల్ల వాటి మెరుపు ఎక్కువ కాలం నిలిచి ఉండడమే కాకుండా మంచి లుకిని కూడా ఇస్తాయి.

ఏవైనా పదార్థాలు అంటుకున్నప్పుడు- స్టీల్ పాత్రలను ఉపయోగించే క్రమంలో వాటికి అప్పుడప్పుడూ కొన్ని పదార్థాలు జిడ్డులా అంటుకుపోతూ ఉంటాయి. ఇందుకోసం స్టీల్ లేదా బరన్ స్క్రబ్‌ని ఉపయోగించకూడదు. అలా అంటుకుపోయిన పదార్థాలను సులభంగా వదిలించేందుకు బాగా మరిగించిన నీటిని ఉపయోగిస్తే సరి. దీనికోసం మనం చేయాల్సిందల్లా పదార్థం అంటుకున్న పాత్రలో సలసలా మరిగించిన వేడినీళ్లు పోసి అవి చల్లారేవరకు ఆ పాత్రను కదపకుండా ఉంచడమే. ఆ తర్వాత స్పాంజ్ లేదా నైలాన్ స్క్రబ్‌ని ఉపయోగించి పాత్రని శుభ్రం చేస్తే అంటుకున్న పదార్థాలు సులభంగా తొలగిపోతాయి. సాధారణంగా నూనె వాడే పాత్రలు అంటే ఆయిల్ క్యాన్, ఆయిల్ బౌల్ లాంటివి బాగా జిడ్డు పట్టేస్తుంటాయి. ఇలాంటప్పుడు ఆ పాత్రలకు కొద్దిగా సబ్బు పట్టించి, బాగా మరిగించిన నీటిని పోసి చల్లారాక తోమితే సులభంగా జిడ్డు వదులుతుంది, పాత్ర కూడా మెరుస్తుంది.

టొమాటో కెచప్‌తో - కొన్ని స్టీల్ పాత్రలకు అడుగుభాగంలో రాగి పూత ఉంటుంది. ఇలాంటి పాత్రలకు స్టీల్ ఒక్కటే కొత్తగా మెరిస్తే సరిపోదు, రాగి కోటింగ్ కూడా కొత్తదనాలా మెరవాలి. ఇందుకోసం వంటింట్లో అందుబాటులో ఉండే టొమాటో కెచప్‌ని ఉపయోగిస్తే సరి. రాగి కోటింగ్ ఉన్న ప్రాంతంలో కెచప్‌ని అప్లై చేసి పది నిమిషాలు అలానే వదిలేయాలి. ఆ తర్వాత స్క్రబ్‌తో వాటిని శుభ్రం చేస్తే కొత్తవాటిలా మెరుస్తాయి.

మాడిపోయినప్పుడు - సాధారణంగా స్టీల్ పాత్రలు మాడిపోయినప్పుడు బ్రౌన్ కలర్‌లో మరకలు పడడమే కాకుండా అవి పాత్ర ఉపరితలానికి చాలా గట్టిగా అతుక్కుని ఉండిపోతాయి. ఇలాంటి వాటిని తొలగించాలంటే ముందుగా ఆ పాత్రలో నీళ్లు పోసి కాసేపు నానబెట్టాలి. ఆ తర్వాత అందులో రెండు చెంచాల బేకింగ్ సోడా వేయాలి. ఇలా చేయడం వల్ల పాత్రకు అంటుకున్న పదార్థాల అవశేషాలు సులభంగా తొలగిపోతాయి. తర్వాత నైలాన్ స్క్రబ్‌తో పాత్రలను శుభ్రం చేయడం ద్వారా మాడిపోయిన మరకలన్నీ పూర్తిగా వదిలిపోతాయి.

వెనిగర్‌తో - పాత్రల్లో పాలు లేదా నీళ్లు ఎక్కువగా మరిగించినప్పుడు ఖనిజాలు ఎక్కువగా చేరడం వల్ల అడుగుభాగం అట్టకట్టినట్లుగా తయారవుతుంది. ఇలాంటప్పుడు మూడు వంతుల నీళ్లలో 1/3 వంతు వెనిగర్ కలిపి ఆ మిశ్రమాన్ని పాత్రలో పోయాలి. తర్వాత కాసేపు కదపకుండా పక్కన పెట్టాలి. కొద్దిసేపటి తర్వాత వేడినీళ్లతో ఆ పాత్రని శుభ్రం చేయడం ద్వారా అడుగుభాగంలో చేరిన ఖనిజాలను పూర్తిగా తొలగిచవచ్చు.

స్టీల్ మెరవాలంటే - స్టీల్ పాత్రలు ఎప్పుడూ మెరుస్తూ ఉండాలంటే అందుకోసం బేకింగ్ సోడా, నీళ్లు కలిపి మెత్తని మిశ్రమంలా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ని ఒక క్లాత్ సహాయంతో పాత్రలకు అప్లై చేసి గోరువెచ్చని నీళ్లతో శుభ్రం చేయాలి. ఆ తర్వాత నీటి మరకలు పడకుండా మెత్తని వస్త్రంతో తుడిచి ఆరబెట్టకోవాలి. ఇలా చేయడం వల్ల స్టీల్ పాత్రలు ఎప్పుడూ కొత్తవాటిలా మెరుస్తూ ఉంటాయి.

తెలియక తప్పులు చేస్తే ఉన్న జుట్టు ఊడిపోతుంది

ఆరోగ్యకరమైన జుట్టు కావాలని ప్రతి ఒక్కరికీ ఉంటుంది. జుట్టు నల్లగా, లావుగా, దృఢంగా ఉండాలని కోరుకుంటారు. అందుకోసం రకరకాల ప్రయత్నాలు చేస్తుంటారు. క్రీములు, షాంపూలు, సీరమ్, మాయిశ్చరైజర్లు ఇలా చాలా రకాల క్రీములు వాడుతుంటారు.

అయినా మంచి జుట్టు సొంతం అవుతుందన్న గ్యారెంటీ లేదు. జుట్టు ఆరోగ్యం అనేది చాలా అంశాలపై ఆధారపడి ఉంటుంది. ఆరోగ్యాన్ని మెరుగు పరచుకునేందుకు ఎన్ని రకాల ప్రయత్నాలు చేస్తారో కొన్ని తెలియకుండా చేసే తప్పుల వల్ల పడ్డ కష్టమంతా వృథా అయిపోతుంది.



హాట్ టూల్స్: స్ట్రెయిట్‌నర్‌లు, కర్లింగ్ ఐరన్‌లు, హెయిర్ డ్రైయర్‌లు వంటి హాట్ స్టైలింగ్ టూల్స్ ఉపయోగించడం వల్ల జుట్టు పాడైపోతుంది. జుట్టు ఎండబెట్టడం, చివర్లు చీలిపోవడం, హెయిర్ షాఫ్ట్ బలహీనపడటం వంటి వాటి వల్ల జుట్టు దెబ్బతింటుంది.

రసాయన చికిత్సలు: హెయిర్ డైస్, కెరాటిన్ హెయిర్ బోటాక్స్ లాంటి మొదలైన రసాయన చికిత్సలు జుట్టు నిర్మాణాన్ని విచ్ఛిన్నం చేస్తాయి. అలాగే జుట్టును బలహీనపరుస్తాయి. వీటి వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది.

బైట్ హెయిర్ స్టైల్స్: సెలబ్రిటీలు రకరకాల హెయిర్ స్టైల్స్ క్యారీ చేస్తుంటారు. వాటిని చూస్తున్నప్పుడు అలా విభిన్నంగా ప్రయత్నించాలన్న కోరిక చాలా మందికి కలుగుతుంది. అయితే అలా జుట్టును బైట్ చేసే స్టైల్స్ వల్ల జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. గట్టిగా లాగి కట్టే హెయిర్ స్టైల్స్ వల్ల జుట్టు కుదుళ్లు దెబ్బతింటాయి.

సాధారణ ట్రిమ్‌లు: ఎప్పటికప్పుడు జుట్టును కట్ చేసుకోవాలి. అలా చేసుకోకపోవడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యం దెబ్బతింటుంది. జుట్టు షాఫ్ట్ పైకి వెళ్లి, ఎక్కువ నష్టాన్ని కలిగించేలా చివర్లు చిట్లిపోతాయి.

తప్పు హెయిర్ ప్రొడక్ట్: జుట్టు రకానికి సరిపడని హెయిర్ ప్రొడక్ట్ లను ఉపయోగించడం వల్ల జుట్టు పాడిబారుతుంది. చివర్లు చిట్లిపోతాయి. జుట్టు ఆరోగ్యం పాడవుతుంది. ఏ ఉద్దేశంతో అయా హెయిర్ ప్రొడక్ట్స్‌ను వాడతామో ఆ లక్ష్యం నెరవేరకపోగా ఆరోగ్యం దెబ్బతింటుంది.

బ్రిమింగ్: కొందరు జుట్టును అతిగా దువ్వుతుంటారు. చిక్కులు పడ్డ జుట్టును అలాగే బలంగా బ్రిమింగ్ చేస్తుంటారు. అలా తరచూ చేయడం వల్ల జుట్టు కుదుళ్లు బలహీనమవుతాయి. అలాగే జుట్టు చిట్లిపోతాయి.

పర్యావరణ కారకాలు: ఎండ, గాలి, ఏపరితమైన ఉష్ణోగ్రతలు వంటి కఠినమైన వాతావరణ పరిస్థితులు జుట్టుపై ఏపరితమైన ప్రభావాన్ని చూపుతాయి. పర్యావరణ కారకాలు జుట్టు ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి.

పప్పు విలువ తెలుసుకోండి

ఎన్ని రుచులున్నా పప్పుతో చేసిన పంటకాల ప్రత్యేకతే వేరు. అయినా సరే! పప్పేనా అంటూ చిన్నచూపు చూస్తుంటాం. కానీ, వీటిల్లోని పోషకాల గురించి తెలిస్తే మాత్రం ఔరా అనక మానం. అవేంటో తెలుసుకుందాం

ముద్దపప్పు, మామిడికాయపప్పు, సాంబారు ఇలా ఏరకం పంటకానికైనా చక్కటి రుచి తెస్తుంది కందిపప్పు. దీన్ని కాస్త దోరగా వేయించి వండితే సరి. ఈ పప్పులో దొరికే ఫోలిక్ యాసిడ్ మహిళలకు అవసరమైన కీలక విటమిన్. ముఖ్యంగా గర్భిణుల్లో పిండం ఎదుగుదలకు, ఆరోగ్యానికి ఇది ఎంతో అవసరం. ఈ పప్పుని రోజూ తినడం వల్ల మేలు చేసే ప్రొటీన్లూ, కొవ్వులూ, కార్బో హైడ్రేట్‌లూ శరీరానికి అందుతాయి. తక్షణ శక్తిని అందిస్తాయి. కొన్ని రకాల గుండె వ్యాధులనూ, క్యాన్సర్లతో పాటు టైప్-2 డయాబెటిస్‌నూ అదుపులో ఉంచే శక్తి దీనికి ఉందంటున్నాయి అధ్యయనాలు.

స్వీట్ చేయాలన్నా, దోశ చేసుకోవాలన్నా, చారు పెట్టుకోవాలన్నా పెసరపప్పుని మించింది లేదు. ఇందులో అధిక మోతాదులో ఫైబర్, తక్కువ మొత్తంలో కెలోరీలు లభిస్తాయి. అలానే, దీనిలో ఐరన్, పొటాషియం, క్యాల్షియం వంటి ఖనిజాలూ తగినన్ని లభిస్తాయి. అందుకే దీన్ని ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల ఎముకలు బలంగా ఉంటాయి. ఇంకా పెసరపప్పు చలువ చేస్తుంది. కాకరకాయ వంటి వేడి చేసే కూరలు వండుకున్నప్పుడు తప్పనిసరిగా పెసరపప్పును వండుకు తినడం వలన వేడిచేయకుండా ఉంటుంది.

తాలింపుల్లో, పచ్చళ్లల్లోనూ ఎక్కువగా వాడే పప్పు శనగపప్పు. శాకాహారులకు చక్కని ప్రొటీన్ ఆధారం. అలానే కాపర్, మాంగనీస్ వంటి ఖనిజాలు ఉండటం వల్ల ఇది మధుమేహాన్ని అదుపులో ఉంచుతుంది.

మధుమేహాన్ని పూర్తిగా తగ్గించే అద్భుతమైన ఆహారాలు

మధుమేహంతో బాధపడుతున్నవారు తరచూ అనారోగ్యకరమైన ఆహారాలు అతిగా తీసుకుంటున్నారు. దీంతో చాలా మందిలో రక్తంలో చక్కెర పరిమాణాలు పెరిగి తీవ్ర దీర్ఘకాలిక సమస్యల బారిన పడుతున్నారు. కాబట్టి ఇలాంటి సమస్యలతో బాధపడేవారు తప్పకుండా పలు రకాల జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆరోగ్యకరమైన ఆహారాలు కూడా ప్రతి రోజు తీసుకోవాల్సి ఉంటుంది. ప్రతి రోజు ఆరోగ్య నిపుణులు సూచించిన ఈ ఫైబర్ కలిగిన ఆహారాలు తీసుకుంటే సులభంగా రక్తంలో చక్కెర పరిమాణాలను నియంత్రించుకోవచ్చు. ఇలాంటి ఆహారాలు ప్రతి రోజు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ కూడా సులభంగా కరిగిపోతుంది. మధుమేహం ఉన్నవారు రక్తంలో చక్కెర పరిమాణాలను నియంత్రించుకోవడానికి ఏ ఆహారాలు ప్రతి రోజు తీసుకోవాల్సి ఉంటుందో తెలుసుకుందాం.

ఈ ఆహారాలు మధుమేహం ఉన్నవారు ప్రతి రోజు తీసుకోండి:

ఓట్స్: ఓట్స్‌తో కూడిన ఆహారాలు ప్రతి రోజు తీసుకుంటే శరీరానికి చాలా రకాల ప్రయోజనాలు కలుగుతాయని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు. ఇందులో ఉండే గుణాలు చాలా రకాల అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం కలిగిస్తాయి. ఇందులో ఫైబర్ కూడా లభిస్తుంది. కాబట్టి సులభంగా రక్తంలో చక్కెర పరిమాణాలను తగ్గిస్తుంది.

గుడ్డు: ఉడికించిన గుడ్డు కూడా శరీరానికి చాలా మంచిది. ఇందులో అధిక పరిమాణంలో ప్రొటీన్స్ ఉంటాయి. కాబట్టి ప్రతి రోజు తినడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ నియంత్రణలో ఉంటుంది. మధుమేహంతో బాధ పడుతున్నవారు తప్పకుండా ఆహారంలో గుడ్డను తీసుకోవాల్సి ఉంటుంది.

అవకాడో: అవకాడోలో మోనోశాచురేటెడ్ ఫ్యాట్ అధిక పరిమాణంలో లభిస్తుంది. వీటిని ప్రతి రోజు తినడం వల్ల రక్తంలో చక్కెర పరిమాణాలు కూడా నియంత్రణలో ఉంటాయి. అంతేకాకుండా శరీరాన్ని దృఢంగా చేసేందుకు కూడా సహాయ పడుతుందని ఆరోగ్య నిపుణులు తెలుపుతున్నారు.

బెర్రీలు: బెర్రీలు ఆరోగ్యాని చాలా మేలు చేస్తాయి. ఇందులో యాంటీఆక్సిడెంట్లు అధిక పరిమాణంలో లభిస్తాయి. వీటిని క్రమం తప్పకుండా ఆహారంలో తీసుకోవడం వల్ల శరీరంలో కొలెస్ట్రాల్ పరిమాణాలు తగ్గి రక్తంలో చక్కెర పరిమాణాలు నియంత్రణలో ఉంటాయని సూచిస్తున్నారు.

ఆహారంతో పాటు ఏ విషయానికీ టెన్షన్ పడకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడం వల్ల మధుమేహం అదుపులో ఉంటుందని మానసిక నిపుణుల సలహా.

మొలకెత్తిన విత్తనాలు తింటున్నారా ?

అయితే ఈ విషయాలను కూడా తెలుసుకోండి



స్పోర్ట్స్ ఆడేవారు, బరువు తగ్గాలనుకునేవారు మొలకెత్తిన విత్తనాలు లేదా స్ప్రౌట్సని తినడాన్ని మీరు గమనించే ఉంటారు. వీటిని తినడ వల్ల కలిగే ప్రయోజనాలు ఏమిటో తెలిస్తే మీరు కూడా వదలకుండా అనునిత్యం తీసుకుంటారు. ఇవి గుండెకు, శరీర ఆరోగ్యానికి కూడా ఉపయోగకరమని వైద్యనిపుణులు చెబుతున్నారు.

మొలకెత్తిన గింజలలో పుష్కలంగా ఉండే ప్రొటీన్, మెగ్నీషియం, ఫాస్పరస్, మాంగనీస్, ఫోలేట్, విటమిన్ సి, విటమిన్ కె వంటి పలు రకాల పోషకాలు ఆరోగ్యాన్ని సంరక్షిస్తాయి. అలాగే ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, అమైనో అమ్లాలు కూడా శరీరానికి చాలా అవసరమైనవి.

మొలకెత్తిన గింజలను నిత్యం తీసుకోవడం వల్ల శరీరంలోని కొలెస్ట్రాల్ తొలగిపోతుంది. ఫలితంగా గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

అధిక బరువుతో బాధపడేవారికి కూడా మొలకెత్తిన విత్తనాలు ప్రయోజనకరంగా ఉంటాయి. ముందుగా చెప్పుకున్నట్లుగా వీటిని తినడం వల్ల జీర్ణ వ్యవస్థ పని తీరు మెరుగుపడుతుంది. అదీకాక మీకు తొందరగా ఆకలి వేయదు. అంతేకాక శరీరంలోని కొవ్వును కరిగించే శక్తి వీటికి ఉంది. అందుకు అథ్లెట్స్ తమ డైట్‌లో భాగంగా వీటిని తీసుకుంటారు.

స్ప్రౌట్స్‌లో ఉండే విటమిన్ సీ, యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయంగా ఉంటాయి. అలాగే రక్తంలో తెల్ల రక్త కణాల వృద్ధికి ఉపయోగకరంగా ఉంటాయి. మొలకలు తినడం వల్ల జుట్టు కూడా బాగా ఒత్తుగా, ఆరోగ్యంగా పెరుగుతుంది.

కండీషనర్‌ను సరిగా వాడుతున్నారా?

షాంపూను నేరుగా కాకుండా కాసిన్ని నీళ్లలో కలుపుకొని తలస్నానం చేయడం మనకు తెలిసిందే. అయితే కేవలం నీటిలోనే కాకుండా కొన్ని పదార్థాలనూ షాంపూలో కలుపుకొని ఉపయోగించుకోవచ్చు. ఫలితంగా జుట్టు మరింత ఆరోగ్యంగా మారుతుంది.

రోజ్‌వాటర్‌లో షాంపూను కలిపి తలస్నానం చేస్తే కుదుళ్లు దురద పెట్టవు. అంతేకాదు జుట్టు మెత్తగా, పట్టుకుచ్చులా మెరుస్తుంది.

షాంపూలో కాస్త ఎసెన్షియల్ ఆయిల్ కలిపి చూడండి. ఇలా చేయడం వల్ల జుట్టు ఊడడం తగ్గడమే కాకుండా మరింత ఒత్తుగా పెరుగుతుంది.

జుట్టు జీవం కోల్పోయి నిర్జీవంగా కనిపిస్తుంటే షాంపూలో నిమ్మరసం కలిపి చూడండి. వెంట్రుకలు నిగనిగలాడుతూ పట్టుకుచ్చులా మెరుస్తాయి.

జుట్టుకు కండీషనర్‌ను సరిగా అప్లై చెయ్యడం వలన చిక్కులు పడకుండా ఆరోగ్యంగా కనిపిస్తుంది. చాలా మంది కండీషనర్‌ను తలకు రాస్తారు. అలా కాకుండా కండీషనర్‌లో కొద్దిగా నీళ్ళు కలిపి కేవలం వెంట్రుకలకు మాత్రమే రాసి, ఫ్యాన్ గాలి కింద ఆరబెడితే పలుచగా ఉన్న జుట్టుకూడా ఒత్తుగా కనిపించడమే కాకుండా చివర్లు చిట్లిపోయే ప్రమాదం తక్కువగా ఉంటుంది. ఇలా ఒక సారి కండీషనర్ పెట్టుకున్న ఎఫెక్ట్ మూడు రోజుల వరకు ఉంటుంది.



అన్నదాతను బిజెపి ప్రభుత్వం కాల్చి చంపడం అమానుషం

కేంద్ర హోం మంత్రి, హర్యానా ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రైతులపై హర్యానా బిజెపి ప్రభుత్వం కాల్పులు జరిపించి శుభ్ కరణ్ సింగ్ అనే రైతును పొట్టన పెట్టుకున్నందుకు హర్యానా ముఖ్యమంత్రి ఎంఎల్ కట్టర్, నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తక్షణమే రాజీనామా చేయాలని విశాఖ జిల్లా అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు.

రైతులపై కాల్పులు, హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో బ్లాక్ డే నిర్వహించారు. దీనిలో భాగంగా విశాఖ జిల్లాలో జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద బ్లాక్ డే కార్యక్రమం జరిగింది.

కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి టి.అచ్యుత రావు, ఏఐసిటియు జిల్లా కార్యదర్శి కే శంకర్రావు, ఐఎన్టియూసీ జిల్లా కార్యదర్శి కె.ఈశ్వరరావులు మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే రైతులు సుభిక్షంగా ఉండాలని అన్నారు. దేశ ప్రజలకు అన్నం పెట్టే రైతులు అప్పులు, అవమానాలు పాలై ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి నేడు దేశంలో నెలకొనడానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ కార్పొరేట్ విధానాలే కారణమన్నారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు ధరలు విపరీతంగా పెరిగాయని వీటిపై కేంద్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలకు భారీగా కోత పెట్టిందని, దీని వలన రైతుల పంటకు పెట్టుబడి పెరిగి గిట్టుబాటు ధర రాక రైతులు దివాలా తీస్తున్నారు అన్నారు.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం మూడు రైతు ప్రజా వ్యతిరేక నల్ల చట్టాలు తీసుకువస్తే వీటికి వ్యతిరేకంగా రైతులు పెద్ద ఎత్తున ఢిల్లీలో ఉద్యమించారని ఆ ఉద్యమానికి మోడీ ప్రభుత్వం తలొగ్గి నల్ల చట్టాలు రద్దు చేసిందని అన్నారు. ఆ సందర్భంగా జరిగిన ఒప్పందంలో రైతుల పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ పార్లమెంటులో చట్టం చేస్తామని మోడీ ప్రభుత్వం అంగీకరించింది. సంవత్సరాలు గడుస్తున్న గిట్టుబాటు ధరల చట్టం చేయక పోవడంతో రైతులు చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాన్ని భగ్నం చేయడం కోసం శత్రు దేశాలతో యుద్ధం చేస్తున్నట్లు కేంద్ర బీజేపీ ప్రభుత్వం రైతులపై దేస్తోంది.

ఇనుపకంచెలు, భారీ బారి కేడ్లు, రోడ్లపై ఇనుప మేకులు పాతించి రైతుల రక్తాన్ని చవిచూస్తోంది. అన్నదాతలపై హర్యానా బీజేపీ ప్రభుత్వం ఏకంగా కాల్పులకు తెగబడింది. రైతును బలితీసుకుంది. ఇందు కోసమేనా ప్రజలు మీకు ఓట్లు వేసి గెలిపించింది అని బిజెపి పాలకులను కార్మిక సంఘాల నేతలు నిలదీశారు. ఈ అమానుషాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది రాజకీయ హత్యగా అన్నారు. దీనిపై 32 సెక్షన్ కింద కేసు నమోదు చేసి సుప్రీంకోర్టు ప్రస్తుత న్యాయమూర్తితో విచారం జరిపించాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ప్రాణాలు కోల్పోయిన రైతు కుటుంబానికి కోటి రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగంలో అత్యంత ప్రముఖులు స్వామినాథన్‌కు భారతరత్న అవార్డు ఇచ్చి ఈయన చేసిన సిఫారసు ప్రకారం రైతుల పంటలకు గిట్టుబాటు ధరల చట్టం చేయకపోవడం స్వామినాథన్‌ను అవమానించడమేనన్నారు.

ఇప్పటికైనా కేంద్రం బిజెపి ప్రభుత్వం పార్లమెంట్లో రైతు వ్యవసాయ కిట్టుబాటు ధర చట్టాన్ని తక్షణమే చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలు నాయకులలో చిత్తశుద్ధితో చర్చలు జరిపి వారి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

రైతే రాజు అని బయటకు ప్రకటించి ఆచరణలో రైతులను కాల్చి చంపడం, నిర్బంధం ప్రయోగించడం బిజెపి రైతు వ్యతిరేక ధోరణకి నిదర్శనం అన్నారు.

రైతులపై నిర్బంధం ఆపకపోతే మోడీ ప్రభుత్వానికి, బిజెపి పాలకులకు ప్రజలు తగిన శాస్తి చేయక తప్పదని హెచ్చరించారు.

కార్మిక కర్షక మైత్రితో రైతులు గిట్టుబాటు ధరచట్టం, సమస్యలు పరిష్కారమయ్యే వరకు విశాఖ కార్మిక వర్గం రైతుల పోరాటానికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు బి.జగన్, పి.మణి, వి.కృష్ణారావు, ఏఐటీయూసీ జిల్లా నాయకులు ఎం మన్మధరావు, బీసీహెచ్ మోహన్, ఎన్కే. రెహమాన్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యూఎస్ఎన్ రాజు, కే. సంతోష్ కుమార్, ఐద్వా జిల్లా నాయకులు కే.కుమారి, కే.సత్యనారాయణ, పి.గోవిందు తదితరులు పాల్గొన్నారు.

కీ.శే. ఎమ్.జి. రామచంద్రన్‌తో ఉన్న ఈ పాత ప్రస్తుతం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ హిల్ ఎక్సలెన్సీ తమిళిసై సౌందరరాజన్.

ఎన్నికల తరువాత ఎంపీపీ భూ అక్రమాల పై విచారణ : జగన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో తోటగరువు గ్రామంలో కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి పర్యటించారు. గత ఎన్నికలలో రెండు ప్రధాన పార్టీల నుండి ఇద్దరు బలమైన అభ్యర్థులు విశాఖ పార్లమెంట్‌కు విడి విడిగా పోటీ చేయగా ఓట్లు చీలి అతి స్వల్ప మెజారిటీతో ఎంపీపీ సత్యనారాయణ గెలిచారని కాంగ్రెస్ నాయకులు జగన్ మురారి అన్నారు. ఆయన గెలిచాక విభజన హామీల కోసం, కేంద్ర నిధుల కోసం, నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేసింది లేదని, ఎంపీ పదవిని అడ్డు పెట్టుకొని వ్యాపారం అభివృద్ధి చేసుకున్నారని ఆయన ఆరోపించారు. 2009లో నియోజకవర్గం ఏర్పడిన దగ్గర నుండి వైసీపీ వరుసగా 3 సార్లు ఓడిపోయిందని, ఈ సారి కూడ వైసీపీ తూర్పు నియోజకవర్గంలో బలహీనమైన అభ్యర్థిని పెట్టిందని, డబ్బు ఉంటే సరిపోదని వ్యూహాలు తెలిసి ఉండాలి, దమ్ము ఉండాలని అది ఎంపీపీకి లేదని ఆయన ఎద్దేవా చేసారు. టీడీపీ అభ్యర్థి వెలగపూడి మీద దీటుగా పోరాడే దమ్ము కాంగ్రెస్‌కి తప్ప ఇంకెవరికీ లేదని, వైసీపీ ద్వేతీయ శ్రేణి నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరాలని జగన్ మురారి పిలుపునిచ్చారు. ఎన్నికల తరువాత ఎంపీపీ భూ అక్రమాల మీద విచారణ మొదలవుతుందని, వైసీపీ కూడ చేప చుట్టేయబోతోందని వైసీపీలో ఉన్నవారికి రాజకీయ భవిష్యత్తు ఉండదని, టీడీపీకి కాంగ్రెస్ మాత్రమే ప్రత్యామయమని ఆయన అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక దండి నాయకత్వాన్ని బలపరచాలని జగన్ కోరారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం- ఓడరేవులపై సిఎస్ సమీక్ష

అమరావతి, 22 ఫిబ్రవరి: రాష్ట్రంలో నిర్మిస్తున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు పలు ఓడరేవుల నిర్మాణ పనుల ప్రగతిపై గురువారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా॥ కె.ఎస్. జవహర్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈసందర్భంగా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మాణ పనుల ప్రగతిని సమీక్షిస్తూ నిర్మాణ పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. ఈ విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి భూసేకరణ, అందుకు సంబంధించి ఏమైనా కోర్టు కేసులు పెండింగ్లో ఉన్నాఅర్జికపరమైన అంశాలపైన ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవడం జరగుతుందని స్పష్టం చేశారు. ఈ విధానిలో ఎట్టి పరిస్థితుల్లోను అక్కడ నుండి విమాన రాకపోకలు సాగే విధంగా పనులు వేగవంతం చేయాలని విమానాశ్రయ నిర్మాణ సంస్థను, అధికారులను సిఎస్ జవహర్ రెడ్డి ఆదేశించారు.

అనంతరం రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట ఓడరేవుల నిర్మాణాల ప్రగతిని, పలు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ ప్రగతిని సిఎస్ జవహర్ రెడ్డి సమీక్షించారు. వీటి నిర్మాణ పనులను మరింత వేగవంతం చేసి నిర్దేశిత గడువు ప్రకారం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సిఎస్ జవహర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

రాష్ట్ర పరిశ్రమలు,పెట్టుబడుల శాఖ కార్యదర్శి డా॥ ఎన్. యువరాజ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనుల ప్రగతిని వివరించారు. ఎటిసి, పరిపాలన భవనం, పాసింజర్ టెర్మినల్స్ నిర్మాణాలు తదితర నిర్మాణాల ప్రగతిని వివరించారు.అలాగే నూతన ఓడరేవుల నిర్మాణానికి సంబంధించి వివరిస్తూ రామాయపట్నం ఓడరేవుకు సంబంధించి ఇప్పటి వరకూ 45 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. అదే విధంగా మచిలీపట్నం, మూలపేట పోర్టుల నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నట్టు వివరించారు. ఆయా పోర్టులకు సంబంధించి ఇంకా చేయాల్సిన భూసేకరణపై రెవెన్యూశాఖతో పాటు కేంద్ర ప్రభుత్వ శాఖలతో సంప్రదింపులు జరిపి సకాలంలో సేకరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సిఎస్ కు వివరించారు.

అదే విధంగా మొదటి దశలో చేపట్టిన జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం, ఉప్పాడ ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పనులు సుమారు 86 శాతం పూర్తయ్యాయని వచ్చే నెలలో వీటిని ప్రారంభించేందుకు వీలుగా మిగతా పనులన్నీ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డా॥ యువరాజ్ వివరించారు.

ఈ సమావేశంలో ఎపి మారిటైమ్ బోర్డు సిఇఓ ప్రవీణ్ కుమార్, మచిలీపట్నం, మూలపేట, రామాయపట్నం పోర్టుల ఎండిలు ఎం.దయాసాగర్, సిహెచ్ బాబూరావు, పి.ప్రతాప్, ఎపి ఎంఐపి సిఇఓ ఆర్ మనోజ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రాజకీయ, సామాజిక సాధికారతతో బలహీన వర్గాలు బలోపేతం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): 47వ రోజున 9వ వార్డులో పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయ కర్త ఎంపీపీ సత్యనారాయణ పాదయాత్ర నిర్వహించారు.

రాష్ట్రంలోని నిరుపేదలకు సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ఏకకాలంలో అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా పట్టాభిషేకం చేద్దామని పార్లమెంట్ సభ్యులు, వైసీపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంపీపీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో పాదయాత్రకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తోందని అన్నారు. ఈ మేరకు 47వరోజు శుక్రవారం హనుమంతవాక జంక్షన్ నుండి వార్డ్ కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతి దాస్‌తో కలిసి పాదయాత్ర నిర్వహించారు.

ఎంపీపీ సత్యనారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో 47రోజుల నుండి నియోజకవర్గంలో పాదయాత్ర నిర్వహించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుంటున్నామని, ఈ రోజు ప్రతి గడపగడపకు పాదయాత్రగా వెళ్లినపుడు ఏపీ ముఖ్య మంత్రిగా సంక్షేమ సారథి జగన్మోహన్ రెడ్డిని ఆశీర్వదించే దిశగా సమిష్టిగా ఆయనకే మద్దతు పలుకుతామని ప్రజలు అంటున్నారన్నారు.

కార్యక్రమంలో మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, వైర్మన్లు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు, పార్టీ శ్రేణులు, మహిళలు పాల్గొన్నారు.

అల్లూరి సీతారామరాజు జిల్లాలో శ్రీ సత్య సాయి సేవా సంస్థలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి దివ్య ఆశీస్సులతో అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు), హుకుంపేట మండలం గడుగుపల్లి గిరిజన గ్రామంలో భగవాన్ "శ్రీ ప్రేమామృత సేవా నిలయం" శ్రీ సత్య సాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకరుచే ప్రారంభం చేస్తారు.

ఎంతో వైభవంగా జరగనున్న ఈ ఆధ్యాత్మిక, సేవా కార్యక్రమంలో విశిష్ట అతిథి ఆర్ జె రత్నాకర్, ఇతర గౌరవ అతిథుల సమక్షంలో శ్రీ మహా గణపతి, శ్రీ గాయత్రీ మాత, శ్రీ కృష్ణ & భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి విగ్రహాలకు ప్రాణ పతిష్ట మరియు ఇతర పూజా కార్యక్రమాలలో పాల్గొంటారు.

అనంతరం భక్తులు, పదాధికారులనుద్దేశించి ఆర్ జె రత్నాకర్ ప్రసంగిస్తారు.

ఈ విశిష్ట కార్యక్రమం లో విశిష్ట అతిథి శ్రీ సత్య సాయి సేవా సంస్థల జాతీయ ప్రెసిడెంట్ & వైస్ చైర్మన్ శ్రీ సత్య సాయి గ్లోబల్ కౌన్సిల్ నిమిష్ పాండ్య, గౌరవ అతిథులు కలెక్టర్ మరియు డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్, అల్లూరి సీతారామ రాజు జిల్లా, సుమిత్ కుమార్ ఐఎఎస్, వి. అభిషేక్ ఐఎఎస్, ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటిడిఎ, పాడేరు, అల్లూరి సీతారామ రాజు జిల్లా, తుహిన్ సిన్హా, ఐపిఎస్, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, అల్లూరి సీతారామరాజు జిల్లా, శ్రీ సత్య సాయి సేవా సంస్థల జాతీయ సేవా విభాగం కోఆర్డినేటర్ శ్రీ ఎస్ కోటేశ్వర రావు, శ్రీ సత్య సాయి సేవా సంస్థల ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ లక్ష్మణ రావు, శ్రీ సత్య సాయి సేవా సంస్థలు అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) జిలా అధ్యక్షులు గణేష్, శ్రీ సత్య సాయి సేవా సంస్థల జాతీయ, రాష్ట్ర, పదాధికారులు, శ్రీ సత్య సాయి మహిళా విభాగం సభ్యులు, శ్రీ సత్య సాయి యువత, అనేక మంది గిరిజన గ్రామాల ప్రజలు, భక్తులు పాల్గొంటారు.

ఎర్రన్నాయుడు ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం : టిడిపి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఎర్రంనాయుడి పోరాట పటిమను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. నాయకులు లోక్ సభ మాజీ సభ్యులు కార్యాలయంలో దివంగత నేత కింజరాపు ఎర్రంనాయుడు జయంతి సందర్భంగా శుక్రవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. యువ నాయకులు ఎర్రంనాయుడు పోరట పటిమను ఆదర్శంగా తీసుకోవాలి ఢిల్లీలో ఉత్తరాంధ్ర వాణిని వినిపించిన వ్యక్తి స్వర్గీయ ఎర్రంనాయుడు అని కొనియాడారు. ఎర్రం నాయుడు స్ఫూర్తిని తీసుకొని తనయుడు రామ్మోహన్ నాయుడు ఉత్తరాంధ్ర సమస్యలపై పార్లమెంట్‌లో తన గళం వినిపిస్తున్నారు అని చెప్పారు.

ఎర్రంనాయుడు ఆశయాలను ముందుకు తీసుకువెళ్తాము అని ఈ సందర్భంగా వారంతా ప్రతిజ్ఞబూనారు.

వైసీపీ నాయకులు విచ్చల విడిగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారు అని ఆరోపించారు వైసీపీ ప్రభుత్వం ఇసుక విషయంలో ఇష్టానుసారం వ్యవరించిందని ఎన్ జి టి రిపోర్ట్ ఇచ్చింది అని చెప్పారు.

సీఎం జగన్ ధన దాహం ఇప్పట్లైనా ఆపాలి అని అన్నారు ఇసుక దొరకక భవన నిర్మాణ కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఉన్న ఒక్క నెలలో అయిన సీఎం జగన్ సక్రమమైన పాలన అదించాలి అని డిమాండ్ చేశారు.

ఇసుక అక్రమ త్రవ్వకాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్ ఎర్రం నాయుడు పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరికి తన సేవలను అందించారని అన్నారు. తెలుగుదేశం పార్టీ పటిష్టతకు కారకులలో ఆయన ఒకరిని గుర్తు చేశారు. టిడిపి హయాంలో ప్రభుత్వ పథకాలు సేవలు ప్రజలకు అందే విధంగా చేసి తద్వారా తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేశారని అన్నారు. కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి లోడగల కృష్ణ, విశాఖ పార్లమెంటు నాయకులు పైల మువ్వాల నాయుడు, విల్లూరి చక్రవర్తి, కోట నరేష్, ముక్క రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ క్షేత్రంలో ఘనంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈరోజు ఉదయం సుప్రభాత సేవ, అనంతరం గరుడ హోమం, పల్లకి సేవ నిర్వహించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, భక్తులు పాల్గొన్నారు.

వ్యక్తిగత కక్షతోనే షర్మిలపై దాడి

● పేదలకు అండగా కాంగ్రెస్ నిలుస్తుంది ● సమస్యలపై పోరాడితే దాడులు చేస్తారా ● వైసీపీ ప్రభుత్వతీరుపై రామకృష్ణ యాదవ్ ఫైర్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నిరుద్యోగుల సమస్యలు, ప్రతి ఏటా జాబ్ విడుదలచెయ్యాలని కోరుతూ ఛలో సెక్రటరియేట్ కార్యక్రమం చేపట్టిన పీసీసీ అధ్యక్షురాలు షర్మిలపై దాడిని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొయ్య రామకృష్ణ యాదవ్ ఖండించారు. ఎన్నికల హామీలో భాగంగా ప్రతి ఏటా జనవరిలో జాబ్ క్యాలెండరు విడుదల చెయ్యాలని, ఖాళీగా ఉన్న గ్రూప్ 1, గ్రూప్ 2 పోస్టులు భర్తీ చెయ్యాలని నిరసన చేపట్టడానికి వెళ్లిన షర్మిలపై వైసీపీ ప్రభుత్వం, జగన్ మోహన్ రెడ్డి కక్ష పూరితంగా వ్యవహరించడమే కాకుండా పోలీసులతో షర్మిలపై దాడి చేయించడం ప్రభుత్వ చేతకాని తనమన్నారు. ఎన్ని కయుకుల్లు పన్నినా నిరుద్యోగులు, పేదల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుందన్నారు. నిరుద్యోగులకు అండగా నిలిచిన షర్మిలపై వ్యక్తిగత కక్షతోనే అసభ్య పదజాలంతో వైసీపీ నేతలు దూషించారని రామకృష్ణ మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు అడ్డుకోవడం వల్లే షర్మిల ప్రాణాలతో బయట పడ్డారన్న యాదవ్ జగన్ ప్రభుత్వంలో పేదలకు, నిరుద్యోగులకే కాదు ప్రతిపక్ష పార్టీ ముఖ్య నేతలకు రక్షణ లేకుండా పోయిందని ధ్వజమెత్తారు. గతంలో ఇలాంటి దుర్మార్గాలను ఎన్నడూ చూడలేదన్నారు. షర్మిల యాత్రతో వైసీపీ నేతలతో పాటు జగన్ కూడా భయపడుతున్నారని మరో రెండు నెలల్లో జగన్ ప్రభుత్వం ఇంటికి పోవడం ఖాయమన్నారు. త్వరలోనే షర్మిల నాయకత్వంలో ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని రామకృష్ణ ఆశాభావం వ్యక్తం చేసారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345,
8247526179

పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రభుత్వ ఉద్యోగ నియామకాలకు జరుగుపోటీ పరీక్షలకు శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానంలో ఉచిత శిక్షణ తరగతులు నిర్వహించడానికి శ్రీధర్ సీసీఇ (కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్), శ్రీ గౌరీ గ్రంథాలయల మధ్య శుక్రవారం మెమొరాండమ్ ఆఫ్ అండర్ స్టాండింగ్-ఎంఒయు (అవగాహన ఒప్పందం) జరిగింది. రాష్ట్రంలో శ్రీధర్ సీసీఇ మొదటిసారిగా పోటీ పరీక్షల శిక్షణ కేంద్రం ఏర్పాటుకు శ్రీ గౌరీ గ్రంథాలయంతో ఒప్పందం చేసుకోవడంతో ప్రత్యేకతను

శ్రీధర్ సీసీఇతో శ్రీ గౌరీ గ్రంథాలయం ఒప్పందం త్వరలో ఇంక్యుబేటర్ నాలెడ్జ్ సెంటర్ ప్రారంభం

సంతరించుకుంది. ఈ సందర్భంగా శ్రీ గౌరీ గ్రంథాలయ కార్యదర్శి కాంత్రేగుల వెంకటరమణ మాట్లాడుతూ త్వరలో శిక్షణకు సంబంధించి గ్రంథాలయంలో ప్రత్యేకంగా 'ఇంక్యుబేటర్ నాలెడ్జ్ సెంటర్'ను ప్రారంభిస్తామన్నారు. 'డిజిటల్ ఇంట్రాక్టివ్ బోర్డు' ద్వారా ప్రముఖ శిక్షకులతో పోటీ పరీక్షలకు శిక్షణ జరుగుతుందన్నారు. రైల్వే, బ్యాంకింగ్, ఐబీపీఎస్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్, గ్రూప్స్, పోలీస్ సబ్ ఇనస్పెక్టర్లు, కానిస్టేబుళ్లు మొదలగు 99 రకాల పోటీ పరీక్షలకు నిరంతరం ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో శిక్షణ, మాక్ టెస్ట్‌లు జరుగుతాయని కాంత్రేగుల వెంకటరమణ అన్నారు.

శ్రీధర్ సీసీఇ డైరక్టర్ ఎ.అన్వేషిరెడ్డి మాట్లాడుతూ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన డిజిటల్ ఇంట్రాక్టివ్ బోర్డుపై ఉన్న క్యూ ఆర్ కోడ్‌ను విద్యార్థులు స్కాన్ చేయడం ద్వారా తాజా నోటిఫికేషన్లకు శిక్షణ జరుగుతుందన్నారు. శిక్షణలో విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తామన్నారు. ప్రతి రోజూ ఆన్‌లైన్‌లో సాయంత్రం 5 నుంచి 8 గంటల వరకు శిక్షణ, ప్రతి ఆదివారం ఆఫ్‌లైన్‌లో మాక్ టెస్ట్‌లు జరుగుతాయన్నారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల శిక్షణ పొందలేకపోతున్న గ్రామీణ, పేద విద్యార్థులకు శ్రీధర్ సీసీఇ పోటీ పరీక్షల ఉచిత శిక్షణ చుక్కానిలా నిలుస్తుందన్నారు. నిరుద్యోగ పేద యువత సంక్షేమం కోసం శ్రీధర్ సీసీఇ ప్రాజెక్ట్ 24లో భాగంగా అనకాపల్లిలో ఉచిత శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. గత 28 ఏళ్లుగా నిరుద్యోగులకు శిక్షణ ఇస్తూ ఉపాధికి దోహదపడిన శ్రీధర్ సీసీఇ రాష్ట్రంలో మొదటిసారిగా శ్రీ గౌరీ గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన శిక్షణా తరగతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని అన్వేషిరెడ్డి విజ్ఞప్తి చేశారు.

పోటీ పరీక్షలకు స్టడీ మెటీరియల్ అందజేత

ఈ సందర్భంగా శ్రీధర్ సీసీఇ (కాలేజ్ ఫర్ కాంపిటేటివ్ ఎగ్జామ్స్) అర్‌ఆర్‌బి, బ్యాంకింగ్, స్టాఫ్ సెలక్షన్ కమిషన్ తదితర పోటీ పరీక్షల స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా శ్రీ గౌరీ గ్రంథాలయానికి శ్రీధర్ సీసీఇ డైరక్టర్ ఎ.అన్వేషిరెడ్డి అందజేశారు.

కార్యక్రమంలో శిక్షకులు కె.సూర్యనారాయణ, గ్రంథాలయ అధ్యక్షుడు దొడ్డి నూకఅప్పారావు, ఉపాధ్యక్షులు కర్రి గంగాధర్, కాంత్రేగుల జగ్గారావు, సభ్యులు బొడ్డేడ జగ్గప్పారావు, కాంత్రేగుల సత్యనారాయణ (ఎస్.ఎఫ్.ఐ.) తదితరులు పాల్గొన్నారు.

5,186 ఇళ్లపట్టాలను పంపిణీ చేసిన కలెక్టర్

విజయనగరం: నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు కార్యక్రమంలో భాగంగా, పేదల పేరిట రిజిష్టర్ చేసిన ఇళ్ల పట్టాలను లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పంపిణీ చేశారు. ఒంగోలులో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శుక్రవారం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సుమారు 25వేల మంది పేదలకు రిజిష్టర్డ్ పట్టాలను సిఎం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని కలెక్టరేట్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం లబ్దిదారులకు జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి రిజిష్టర్డ్ పట్టాలను అందజేశారు. విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో రెండో విడత క్రింద సారిక ఎలిసిడి లేఅవుట్లలో 3,403 మందికి, జమ్ము నారాయణపురంలో 1053 మందికి, 90రోజుల కార్యక్రమం క్రింద గుంకలాం లేఅవుట్‌లో 730 మందికి, మొత్తం 5,186 మందికి పట్టాలను పంపిణీని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ వెంకట త్రివినాగ్, జిల్లా గృహనిర్మాణ శాఖ పిడి శ్రీనివాసరావు, డిఇలు, ఎఇలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

హత్య కేసులో ముద్దాయికి జీవిత ఖైదు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రోలుగుంట పోలీస్ స్టేషన్లో 2017 మే 22న నమోదైన కేసులో నిందితుడైన అద్దేపల్లి అప్పారావు(50), కొప్పూరు గ్రామం, రోలుగుంట మండలానికి చెందిన నిందితుడు హత్య చేసిన కేసులో జీవిత ఖైదు, కఠిన కారాగార శిక్ష, జరిమానా రూ.2,000లు రూపాయలు విధించారు. కట్టిన పక్షంలో మరో 2 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ విశాఖపట్నం, XIIవ ఎ.డి.జె కోర్టు, ఫిబ్రవరి, శుక్రవారం తీర్పు వెల్లడించిందని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. హత్యకు దారి తీసిన సంఘటన, వివరాలను ఎస్పీ మురళీకృష్ణ వివరించారు.

నిందితుడు భార్య నూకాలతల్లికి మృతుడు మంత్రి సత్తి బాబుకు అక్రమ సంబంధం కలిగి ఉన్నారని తెలిసి మృతుడును నిన్ను చంపేస్తాను అని ఎక్కడపడితే అక్కడ నిందితుడు హెచ్చరించేవాడన్నారు. 2017 మే 21న గ్రామంలో ఆంజనేయ స్వామి గుడి వద్ద హరిభజన కార్యక్రమం సందర్భంగా మృతుడు అక్కడికి వెళ్లి భజన అనంతరం నిందితుడి భార్య నూకలతల్లితో అక్రమ సంబంధం ఉండటం వలన సుమారు రాత్రి 12:30 గంటల సమయంలో నిందితుడు భార్యతో వారి ఇంటి మేడ పైన కలిసి ఉన్నట్లు, సుమారు అర్ధరాత్రి ఒంటి గంటన్నర సమయంలో నిందితుడికి అనుమానం వచ్చి మేడ పైకి వచ్చి చూసి కోపోద్రిక్తుడై మృతుడు మంత్రి సత్తి బాబును ఇటుక బెడ్డతో దాడి చేసి తలపై కొట్టి గాయపరిచినట్లు, మృతుడు తల, చెవి, నోరు, ముక్కు నుండి రక్తం కారి చనిపోయినట్లు సదరు విషయం తెలిసి మృతుడు అన్నయ్య(ఫిర్యాది) మరియు గ్రామస్తులు రోలుగుంట పోలీస్ స్టేషనకు ఫిర్యాదు చేశారు.

రాష్ట్ర డిజిపి కె.వి.రాజేంద్రనాథ్ రెడ్డి వారి ఆదేశాల మేరకు ప్రయాంటీ కేసులో భాగంగా ఈ కేసును అప్పటి కొత్తకోట సిఐ జి.కోదేశ్వరరావు దర్యాప్తు పూర్తి చేసి నిందితుడిని అరెస్ట్ చేసి, న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారన్నారు. తదుపరి విచారణ పూర్తయిన తర్వాత XII వ ఎ.డి.జె కోర్టు, విశాఖపట్నం న్యాయమూర్తి పి.గోవర్ధన్ ముద్దాయి అయిన అద్దేపల్లి అప్పారావుకు జీవిత ఖైదు కఠిన కారాగార శిక్ష రూ.2,000/- జరిమానా విధించారు. జరిమానా కట్టని పక్షంలో 2 నెలల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ హత్య కేసులో అడిషనల్ పి.పి వి.దేవానందరావు వారి వాదనలు సమర్థిస్తూ XIIవ ఎ.డి.జె కోర్టు, విశాఖపట్నం ఈ తీర్పును వెల్లడించారు.

జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ ఐపీఎస్., వారు దర్యాప్తు అధికారులు ఇన్స్పెక్టర్ జి.కోటేశ్వరరావు మరియు వాదనలు వినిపించిన అడిషనల్ పీ.పీ వి.దేవానందరావుని, రోలుగుంట పోలీసులు, కోర్టు మానిటరింగ్ సెల్ సిబ్బంది సాక్షులను సకాలంలో కోర్టులో హాజరుపరిచి, నిందితుడికి శిక్ష పడే విధంగా దర్యాప్తు నిర్వహించిన అధికారులను అభినందించారు.

సేవా పురస్కారాల గ్రహీతలకు అభినందన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక జి.ఎ.ఎం.సి జోనల్ కార్యాలయంలో వాలంటరీలకు వందనం కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన వాలంటీర్లకు సేవవజ్ర, సేవారత్నసేవ ప్రశంసా పురస్కారాలతో సత్కరించారు నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనకాపల్లి పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు కార్పొరేటర్‌లు మందపాటి సునీత, జాజుల ప్రసన్న లక్ష్మి, రమేష్ కొణతాల నీలిమ భాన్కర్, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాసరావు పట్టణ ప్రధాన కార్యదర్శి దాడి నారాయణ రావు 84వ వార్డు ఇన్చార్జ్ కొరుకొండ రాఘవ యువజన విభాగం అధ్యక్షుడు ఉగ్గిన అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా గోపూజ, లక్ష్మీ గణపతి హెూమం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ప్రతిష్ఠా శతజయంతి ఉత్సవాలలో భాగంగా శుక్రవారం ఒకటవ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నగర సంకీర్తన, గోపూజ, ప్రదక్షిణలు, అమ్మవారి మూల విరాట్‌కు పంచామృత అభిషేకం, నవకలశ నృపనము లక్ష్మీగణపతి హెూమం, కార్యక్రమం, నీరాజన మంత్ర పుష్పములు, తీర్థ ప్రసాదములు ఘనంగా జరిగాయి. అన్నవరం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయానికి చెందిన పోల్నాటి గోవిందరావు ప్రవచనాలు ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో శత జయంతి ఉత్సవముల చైర్మన్ కొరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుఫాలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ పుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

శతశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో పలు పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు ఉపవిద్యాశాఖాధికారి పి. అప్పారావు. అభ్యసన సామర్థ్యాలు పరిశీలన చేసి వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఉపాధ్యాయులకు సూచనలు ఇచ్చారు. మండలంలో జానకయ్యపేట హైస్కూలును ఉపవిద్యాశాఖాధికారి పి.అప్పారావు ఆకస్మికంగా సందర్శించారు. ముందుగా నేటి నుండి ప్రారంభమయ్యే పదవతరగతి సంసిద్ధతా పరీక్షలకు విద్యార్థులను ఉపాధ్యాయులు ఎలా సంసిద్ధం చేశారో అయనే స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నాపత్రం నమూనా ఎలా ఉంటుందో పిల్లలను అడిగి వారి నుండి వచ్చిన సమాధానాలకు సంతృప్తి వ్యక్తం చేశారు. పబ్లిక్ పరీక్షలకు కేవలం 24 రోజులు మాత్రమే ఉన్నాయని శతశాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నేటి నుండి జరుగుతున్న పరీక్షల సమాధాన పత్రాలను వెంటనే మూల్యాంకనం చేసి విద్యార్థులు స్థాయిని అంచనావేసి వెనుక బడిన వారికి ప్రత్యేకమైన వ్యక్తిగత శ్రద్ధ చూపించాలన్నారు. సంబంధిత సబ్జెక్ట్ ఉపాధ్యాయులు విధిగా బాధ్యత వహించాలని అదనపు తరగతులను నిర్వహించాలని తాను పాఠశాలల్లో నిర్వహిస్తున్న అదనపు తరగతులను తప్పనిసరిగా ఆకస్మికంగా సందర్శిస్తానని అన్నారు. పిల్లల మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. స్వయంగా చిన్నారులతో కూర్చుని భోజనం రుచి చూశారు. పిల్లలకు రుచికరమైన ఆహారాన్ని అందించాలని, లేకుండే ఉపేక్షించేది లేదన్నారు. అనంతరం అరు నుండి ఎనిమిదవ తరగతి చదువుకున్న విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. నేరుగా తరగతులో చిన్నారులతో మాట్లాడి సామర్థ్యాలను చూశారు. సంబంధిత రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల టీచింగ్ నోట్స్‌లు, పాఠ్యప్రణాళికలను పరిశీలించారు. కేవలం పదవ తరగతికే కాకుండా అన్ని తరగతుల విద్యార్థులలో వెనుకబడిన వారిని గుర్తించి అదనపు బోధన తరగతులను నిర్వహించాలన్నారు. ఈ విద్యాసంవత్సరంలోనే ప్రతీ విద్యార్థికి చదవడం, వ్రాయడం రావాలని ఆయన పేర్కొన్నారు ఆయన వెంట స్థానిక మండల విద్యాశాఖాధికారి కె.నరేష్, ప్రధానోపాధ్యాయులు సిఆర్పీ డి.అప్పారావు, దేవి తదితర ఉపాధ్యాయులు ఉన్నారు.

విశాఖ ఉత్తర నియోజకవర్గంలో టిడ్కో గృహాల రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గం 45వ వార్డు ఏఎస్సార్ నగర్లో 45వార్డు కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కంపా హనోక్ అధ్వర్యంలో టిడ్కో గృహాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ పత్రాలు లబ్దిదారులకు శుక్రవారం పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు పాల్గొని లబ్దిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కల సాకారం కావాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. విద్య, వైద్యం, ఉపాధికి పెద్ద పేట వేసిన ముఖ్యమంత్రి పేదవాడు సొంత ఇల్లు కలిగివుండే విధంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేసారని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో డబ్బు కట్టించుకొని లబ్దిదారులకు ఇల్లు కట్టి ఇవ్వడంలో విఫలమయ్యారని, మా ప్రభుత్వంలో వారి నగదును వారికి తిరిగి వాపసు చేయడమే కాకుండా లబ్దిదారులు అందరికీ ఉచితంగా టిడ్కో గృహాలు కట్టి ఇవ్వడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో 45వార్డు అధ్యక్షులు పైడి రమణ, ఏపీడీ పద్మావతి, ఇతర అధికారులు, 45వార్డు నాయకులు హరిపట్నాయక్, అది లక్ష్మి, నాయుడు, నేపాల్ శ్రీను, సన్నీ, బాబూరావు, దుర్గా, గణపతి, మాత ఇసు, సతీష్, పైడి నాగరాజు, నరసరావు, సచివాలయం సిబ్బంది, వాలంటరీ సిబ్బంది, ఆర్‌పిలు తదితరులు పాల్గొన్నారు.

బిజెపి ప్రజా పోరుయాత్ర వాహనం ప్రారంభం

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు ఈనెల 22 నుంచి 29 వరకు జరుగు ప్రజా పోరు యాత్రలో భాగంగా ఈరోజు నక్కపల్లిలో పోరుయాత్ర వాహనాన్ని పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ రంగ రమేష్ జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర జనరల్ సెక్రెటరీ పాకలపాటి రవి రాజు అనకాపల్లి జిల్లా ఉపాధ్యక్షులు పోలనాటి నానాజి నక్కపల్లి మండల అధ్యక్షులు కోసూరి శ్రీనివాస్ రావు పాయకరావుపేట మండలం అధ్యక్షులు వేములు వెంకటేశ్వర రావు, ఎస్.రాయవరం మండల అధ్యక్షులు బి.జోగి నాయుడు కోటఉరట్ల మండల అధ్యక్షులు పైలా కనకరాజు, స్టేట్ కౌన్సిల్ మెంబర్ కోనే రంగయ్య స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు మంచాల గాంధీ, యువ మోర్చా జనరల్ సెక్రెటరీ అచంట శ్రీకాంత్, బిజెపి పార్టీ నియోజకవర్గ విస్తారక్ బిజెపి నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

మెడికల్ కాలేజీల సీమాచారాన్ని బహిర్గతం చేయాలి

రాష్ట్ర సమాచార కమిషన్‌లో అప్పీళ్లు విచారణ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): రాష్ట్రంలో కొత్త మెడికల్ కాలేజీల ఏర్పాటుకు సంబంధించిన సమాచారాన్ని తక్షణం బహిర్గతం చేయించాలని ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త, పబ్లిక్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ కాంత్రేగుల వెంకటరమణ డిమాండ్ చేశారు. మెడికల్ కాలేజీల సమాచారం విషయమై రాష్ట్ర సమాచార కమిషన్‌లో దాఖలైన మూడు అప్పీళ్లను శుక్రవారం వర్చువల్ విధానంలో రాష్ట్ర సమాచార కమిషనర్ ఐలాపురం రాజా విచారించారు. విచారణకు కమిషనర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, ఏపీఎంఎస్ఐడీసీ (ఏపీ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్), డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌ల ఆర్టీఐ అధికారులు గైర్హాజరయ్యారు. దీనిపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్టీఐ చట్టం ఉద్యమకర్త కాంత్రేగుల వెంకటరమణ కమిషనర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, ఏపీఎంఎస్ఐడీసీ, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయాలకు రాష్ట్రంలో మెడికల్ కాలేజీల ఏర్పాటులో భాగంగా అనుమతులు కోసం 2019 జనవరి 1 నుంచి సమాచారం ఇచ్చు తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపిన ప్రతిపాదనలు, అనుమతులు పొందిన, తిరస్కరణకు గురైన కాలేజీలు, ఉత్తర్వులు, కాలేజల నిర్మాణాలకు విడుదలైన నిధులు, కాలేజీల నిర్మాణానికి సేకరించిన స్థలాల ఉత్తర్వులు, ప్రభుత్వ, ప్రైవేటు రంగంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు నిబంధనలు, ఆర్టీఐ చట్టం-2005 సెక్షన్ 4 (1) (బి) తెలుగు కాపీ కోసం దరఖాస్తులు వేర్వేరుగా దాఖలు చేశారు. అయితే అధికార యంత్రాంగాలు ఆర్టీఐ సెక్షన్ 6 (1), 19 (1) దరఖాస్తులకు స్పందించలేదు. దీంతో రాష్ట్ర సమాచార కమిషన్‌ను దరఖాస్తుదారు ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం అప్పీళ్లు (నెం.8490, 8492, 8493/ఎస్ఐసీ-ఐఆర్/2023)ను సమాచార కమిషనర్ ఐలాపురం రాజా విచారించారు. ఈ సందర్భంగా వైద్య విద్యార్థుల భవిష్యత్‌తో ముడిపడిన మెడికల్ కాలేజల సమాచారాన్ని ఏదాదిగా కోరుతున్నా స్పందించకపోగా కమిషనర్ ఆఫ్ హెల్త్, ఫ్యామిలీ వెల్ఫేర్, ఏపీఎంఎస్ఐడీసీ, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ కార్యాలయాలు ఒకరిపై మరొకరు నెట్టుకుంటూ దాటవేత ధోరణితో వ్యవహరించడం తగదని కాంత్రేగుల వెంకటరమణ అందోళన వ్యక్తం చేశారు.

ఎం.వి.ఆర్ అన్న క్యాంటీన్లో రూపాయికే భోజనం



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఎంవిఆర్ ఆహార యోజన కార్యక్రమంలో ఒక్క రూపాయికి మధ్యాహ్నం భోజనాన్ని స్వయంగా ఎంవిఆర్ తనయుడు సతీష్ బాబు సందర్శించి పేదలతో కలిసి భోజనం చేశారు. అక్కడ పేద ప్రజలతో మమేకమై వారికి భోజనం వడ్డించారు. వారితో భోజనం నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. భోజనం చాలా బాగుందని, మంచి నాణ్యత కలిగిన ఆహారమని అక్కడ ప్రజలు చాలా సంతోషంతో చెప్పారు. పేద ప్రజలు ఎంతగానో ఈ ఎంవిఆర్ ఆహార యోజన కార్యక్రమాన్ని కొనియాడారు. అక్కడికి వచ్చిన సతీష్ బాబుని మెచ్చుకున్నారు. ఎంవిఆర్ పేద ప్రజలకోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో సతీష్‌బాబు టీం సభ్యులు మరియు యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమ - అభివృద్ధి పాలనకు వారధులు వాలంటీర్లు : మాజీ మంత్రి

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుని నడిపిస్తున్న వాలంటీర్లకు సేవా పురస్కారాలు అందించే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రూ.40లక్షల నిధులతో నిసి రోడ్డు పనులకు శంకుస్థాపన జరిగింది. నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. రాష్ట్రానికి జగనన్న ఎందుకు కావాలి కార్యక్రమాన్ని భీమిలి మండలం లక్ష్మిపురం పంచాయతీలో బోని బంగారు నాయుడు ఆధ్వర్యంలో డిజే మోతలతో, బాణాసంచా వెలుగులతో, దారిపొడుగునా ప్లెక్సీల అలంకరణతో ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు అయిన ముత్తంశెట్టి శ్రీనివాసరావుకి వైస్ యంపిపి బోని బంగారు నాయుడు ఘనంగా సాదర స్వాగతం పలికారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు ను సేవలను కుల, మత, వర్గ, లింగ, రాజకీయ అనుబంధాలకు అతీతంగా అర్హులైన ప్రతీ లబ్ధిదారుల ఇంటి ముంగిటకు "నవ రత్నాలు" రూపంలో చేయూతనే ప్రజల జీవన ప్రమాణాలను పెంపొందించేలా చేసే వారిధి ఈ వాంటీర్లు అంటూ వైస్ యంపిపి బోని బంగారు నాయుడు వారిని ప్రశంసించారు.

కార్యక్రమంలో భాగంగా అవంతి కరోనా సమయంలో కూడా నిరంతరం సేవలు అందించిన వాలంటీర్లను అభినందించి మీ సేవలు ఎన లేనివని కొనియాడారు.

వివక్ష చూపని పాలన, సంక్షేమ పథకాలు నేరుగా గడప గడపకు అందాలన్న ప్రతీ పేదవాడి బ్రతుకు బాగుపడాలి అన్నా, ఇప్పుడు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరల మరింతగా అమలు చేయాలన్నా రాష్ట్రానికి జగనన్న మళ్ళీ కావాలి అన్నారు జెడ్పిటిసి గాడు వెంకటప్పుడు. యంపిపి వాసురాజు మాట్లాడుతూ జగనన్న ద్వారా భీమిలిలో అవంతి అందిస్తున్న సంక్షేమ పథకాలు నియోజకవర్గం ప్రతీ గడప లో ఒక్క పథకం రూపేణా అందాయని, పార్టీ కి ఓటు వేయని వారికి కూడా అందించడం జరిగింది అని, మౌనసాక్షి ఉన్న ప్రతీ ఒక్కరు రాబోయే ఎన్నికల్లో భీమిలి లో ఫ్యాన్ గుర్తు పై అవంతిని గెలిపించాలని కోరారు.

అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ ప్రతీ ఏడాది తమ తమ పరిధిలో ఉన్న 50 ఇళ్ళలో గడప గడపకు వెళ్ళి విశిష్ట సేవలు అందిస్తున్న వాలంటీర్ల పని తీరును అభినందిస్తూ ప్రతీ ఏడాది వారిని సన్మానించి, వారికి పురస్కారాలు అందించడం చాలా సంతోషంపడగ్గ విషయం అని, గ్రామాలే మన దేశానికి పట్టు కొమ్మలు అన్నారు. రైతు బాగుంటెనే దేశం బాగుంటుంది దేశం బాగుంటేనే రాష్ట్రంతో పాటు రాష్ట్ర ప్రజలు బాగుంటారనే దృఢమైన సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ ఆయన పాదయాత్రలో 13 జిల్లాల్లో ప్రజలు పడే సమస్యలు, ఇబ్బందులు నేరుగా తెలుసుకొని ప్రతీ ఒక్కరికీ గడప గడపకు వెళ్ళి ఎలాంటి వివక్షకు అవినీతికి ప్రాంతాలు, పార్టీలు, కులాలు, మతాలు అనేది ఏదీ తావు లేకుండా ప్రతీ పథకం ప్రతీ సేవ అందించాలని గాంధీజి కలలు కన్న స్వరాజ్యం అనెడి సచివాలయాలు నిర్మాణాలు చేపట్టి వాలంటీర్లను, ఏర్పాటు చేసి ప్రజలు ఆశించిన ఉత్తమమైన సేవలు అందించటం జరుగుతుంది అని, గత ప్రభుత్వాలు లో ఏ పథకం కోసమైనా ఎలాంటి అవసరమైనా ప్రభుత్వ అధికారులు కార్యాలయాలు చుట్టూ కాళ్ళు అరిగేలా తిరిగే పరిస్థితిని మార్చి ప్రభుత్వ పాలనే ప్రజల వద్దకు తెచ్చింది. ఈ వాలంటీర్లు వ్యవస్థ అని, కరోనా సమయంలో కూడా ఒకరిని ఒకరు చూసుకోలేని పరిస్థితుల్లో కూడా తమ ప్రాణాలకు తెగించి ఎంతో మంది జీవితాల్లో ప్రాణాలు కాపాడి వెలుగులు నింపిన స్వచ్ఛంద సేవకులు జగనన్న నియమించిన వాలంటీర్లు. వీరికి ఈరోజు జరుగుతున్న ఈ సన్మానాలకు, అవార్డులకు వీరు నిజమైన అర్హులు అని, జగనన్న వాలంటీర్లు అయిన మిమ్మల్నే నమ్ముకున్నారని, మీరంతా ఆయన మానసిక పుత్రికలు, పుత్రులు. మీరే ఆయన ధైర్యం, నమ్మకం. మీరంతా ఆయన అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ రాష్ట్రంలో మంచి పాలనకు మీపంతు పాటు పడాలని పిలుపునిస్తూ మాట్లాడారు.

అనంతరం భీమిలి మండలంలో 323 మంది వాలంటీర్లకు గాను ఇద్దరికి సేవా పత్ర, 5గురికి సేవా రత్న, 316 మందికి సేవా మిత్రా అవార్డులు, స్వచ్ఛంద సేవా విధులు నిర్వహిస్తున్న వాలంటీర్లను ఘనంగా సన్మానించి అవంతి చేతులు మీదుగా మొత్తం 49 లక్షల 80 లక్షలు రూపాయలు అందివ్వడం జరిగింది.

అనంతరం 1500 మందికి అవంతి స్వయంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ విందును ఆయనే ప్రారంభం నుంచి చివరి వరకు అందరికీ వడ్డించడం చేసారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, భీమిలి మండలం వైసిపి శ్రేణులు, సచివాలయం కన్వినర్లు, గృహ సారథులు, ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు, కార్యకర్తలు, అభిమానులు, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

శ్రీ నూకంబిక అమ్మవారిని దర్శించుకున్న శ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): శుక్రవారం అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంకు శ్రీ నిత్య విద్యానంద భారతి స్వామి విచ్చేసి అమ్మవారిని దర్శించుకున్నారు. చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, సహాయ కమీషనర్, ఈఓ బండారు ప్రసాద్, ధర్మకర్త మళ్ళవరపు ఈశ్వర్రావు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారికి పూజలు జరిపించారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతదేశంలోని పలు దేవాలయాలకు పాదయాత్రగా వెళ్ళానని, ఆదిపరాశక్తి తన ధ్యానంలో కనిపించి తనకు ఇల్లు కట్టమని ఆదేశించారని, ఆ ప్రయత్నం లోనే మారోమారు అన్నీ దేవాలయాలు సందర్శిస్తున్నామని అన్నారు. అయితే అన్నీ దేవాలయలలో కంటే శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నప్పుడు కలిగిన అనుభూతి ఏ చోట కలగ లేదన్నారు. ఇక్కడ కూడా అమ్మవారి ఆలయం సుందరంగా నిర్మితమవ్వడం ఇక్కడ ప్రజల అదృష్టమని అన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని దేవస్థానం తరపున సత్కరించారు. పలువురు భక్తులు స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం చైర్మన్, ఈఓ మహిళా సిబ్బందికి దేవస్థానం తరపున యూనిఫార్మ్‌లు అందజేశారు.

ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): ఎన్ఆర్ఐ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్, విశాఖపట్నం వైద్య కళాశాలలో 2018-19 సంవత్సరంలో చేరిన విద్యార్థులు వారి వైద్య విద్యని పూర్తి చేసారు.

ఈ సందర్భంగా కళాశాల యాజమాన్యం మరియు కళాశాల డీన్ డా॥ పి.వి.సుధాకర్ గ్రాడ్యుయేషన్ డేని నిర్వహించి విద్యార్థులకు మెడికల్ డిగ్రీలను అందించారు. దీనికి ముఖ్య అతిథిగా ప్రముఖ నెఫ్రాలజిస్ట్ డా॥ టి. రవి రాజు మరియు గెస్ట్ ఆఫ్ హానరగా డా॥ టి. రవి రాజు సతిమణి డా॥ రాధా రవి రాజు, ఎన్. ఆర్. కే. రెడ్డి మరియు మెడికల్ సూపరింటెండెంట్ డా. కృష్ణ మూర్తి శాస్త్రి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా॥ శ్రీధర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పి.శివ ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తదితరులు పాల్గొన్నారు. 2018 - 19 సంవత్సరానికి చెందిన విద్యార్థి డా॥ సాయి కుమార్ రంప ఉత్తమ మార్కులతో మెడికల్ విద్యను పూర్తి చేసాడు. కళాశాల యాజమాన్యం మరియు కళాశాల డీన్ డా॥ సాయి కుమార్ రంపని బెస్ట్ అవుట్ గోయింగ్ స్టుడెంట్‌గా ప్రకటించి బంగారు పతకంతో, సర్టిఫికెట్‌తో సత్కరించారు.

ఇవిఎంలపై గిరిజనులకు అవగాహన

ఎస్.కోట, (విజయనగరం), ఫిబ్రవరి 23 : స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు ప్రాధాన్యత, ఇవిఎంల వినియోగంపై జిల్లా ప్రజలకు విస్తృత అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఎస్.కోట మండలం దారపర్తిలో సంచార వాహనం ద్వారా ఇవిఎంల వినియోగంపై గిరిజనులకు అవగాహన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. సంత కాపడంతో పెద్ద సంఖ్యలో గిరిజనులు సమీపాన ఇవిఎంను వినియోగించి ఓటు వేశారు. ఇవిఎంలలో ఓటు వేసే విధానం, వివి ప్యాట్‌లు పనిచేసే పద్ధతిని బిఎల్ఓలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించారు. ప్రతీఒక్కరూ తమ ఓటుహక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని ఈ సందర్భంగా వారిని కోరారు.

బస్సు ఢీకొని వ్యక్తి మృతి

రూ.1.49 కోట్ల పరిహారం చెల్లించాలని కోర్టు తీర్పు

ధానే: ఓ రోడ్డు ప్రమాద ఘటనలో కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఐదేళ్ల క్రితం నాసిక్ సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వ్యక్తి కుటుంబానికి రూ.1.49 కోట్ల పరిహారం చెల్లించాలని మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ తీర్పునిచ్చింది. ఈ మేరకు సంబంధిత వ్యక్తులకు కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

ముంబైలోని బోరివలిలో నివాసం ఉంటున్న నీలేశ్ జోషి (39) అనే వ్యక్తి 2018 నవంబర్ 10వ తేదీన తన ఎస్‌యూవీ కారులో వెళ్తుండగా నాసిక్ సమీపంలోని సిన్నార్-షిర్డీ రోడ్డులోని పెట్రోల్ పంపు వద్ద ఓ బస్సు ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో నీలేశ్‌తో పాటు అదే కారులో ప్రయాణిస్తోన్న మరో అయిదుగురు మృతి చెందారు. నీలేశ్ చనిపోయే నాటికి ఓ ప్రైవేటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థలో పని చేస్తున్నాడు. అప్పట్లోనే అతను నెలకు రూ.లక్ష వేతనంగా పొందుతున్నాడు. మరో కన్సల్టెన్సీ సంస్థకు అందిస్తున్న సేవలకు గాను నెలకు రూ.75వేలు సంపాదిస్తున్నాడు. ఈ ప్రమాదంలో నీలేశ్ మృతి చెందడంతో అతని పైనే ఆధారపడిన అతని కుటుంబం కేసు నమోదు చేశారు. ఇటీవల మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రైబ్యునల్ ముందుకు ఈ కేసు విచారణకు రాగా మృతుడి తరపు బంధువులు కోర్టుకు వివరాలను అందించారు. ఫిబ్రవరి 12 నాటి తన ఉత్తర్వుల మేరకు వివరాలను గురువారం అందుబాటులో ఉంచారు.

దీనిని పరిగణనలోకి తీసుకున్న ధర్మాసనం నీలేశ్ బంధువులకు రూ.1.49 కోట్ల పరిహారాన్ని చెల్లించాలని ఆదేశించింది. పిటిషన్ దాఖలు చేసినప్పటి నుంచి ఆ మొత్తానికి 7.5 శాతం వడ్డీని కూడా జత చేసి అందించాలని తీర్పు వెలువరించింది. బస్సు యజమాని చంద్రకాంత్ లక్ష్మీనారాయణ ఇందాని నిర్లక్ష్యంగా బస్సు నడిపి ప్రమాదానికి కారణం అయినందుకుంకు గానూ అతను, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్‌కు రూ.1.49 కోట్లు చెల్లించాలని కోర్టు తన ఉత్తర్వుల్లో ఆదేశించింది. పిటిషన్ దాఖలు చేసిన తేదీ నుంచి 7.50 శాతం వడ్డీతో పాటు జోషి. మ్యాక్స్ వైస్‌పర్సన్, ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్సీ అగర్వాల్ తీర్పు వెలువరించారు.

మై ఫస్ట్ ఓటు ఫర్ సిబిఎన్ పోస్టర్లను ఆవిష్కరించిన నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): భావితరాల భవిష్యత్తు కోసమే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వాలని మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. నాలుగేళ్లుగా రాష్ట్రానికి పట్టిన పరిశ్రమలపై, పెట్టుబడులపై శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగన్ రెడ్డి పాలనలో రాష్ట్రంలో జరిగిన విధ్వంసాన్ని టీడీపీ శ్రేణులు ఆవిష్కరించారు. వైకాపా ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్న పరిశ్రమలను తరిమివేసిందని ఆరోపించారు. జగన్ రెడ్డి నిరంకుశ పాలన వల్ల రాష్ట్రం నిరుద్యోగ ప్రదేశ్‌గా మారిపోయిందని అన్నారు. యువత అందరూ రాష్ట్రంలోని అవినీతిని, వైకాపా ప్రభుత్వాన్నీ గద్దె దించాలని కోరారు. ఏటా జాబ్ క్యాలెండర్ పేరుతో నిరుద్యోగులను మోసం చేసిన జగన్ రెడ్డికి 2024 ఎన్నికలలో యువతే నరైన గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత నియోజకవర్గ అధ్యక్షుడు సందిన సునీల్ కుమార్, మండల యువత అధ్యక్షుడు మరపురెడ్డి సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శి చండక నర్సింగరావు, తలారి కాళి నాయుడు, కరణం పవన్ కుమార్, మువ్వల నూర్య నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

యువతకు వివరించాలని కోరారు. రాష్ట్రంలోని కొత్తగా ఓటు హక్కు వచ్చిన యువతీ యువకులను కలసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలసిన ఆవశ్యకతను వివరించాలని పిలుపునిచ్చారు. టీడీపీ- జనసేన ప్రభుత్వం రాగానే నెలకు 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం అని అన్నారు. అనకాపల్లి పట్టణం స్థానిక పార్టీ కార్యాలయంలో మై ఫస్ట్ ఓటు ఫర్ సిబిఎన్ పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. వైకాపా ప్రభుత్వం

Sugar Free
Fitearly
నడిపయస్సులకు దివ్య శక్తి
ఫిట్ ఎర్లీ
थकावट से सत्वर उपसमन
फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లి" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి
ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179
ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED
HEALTH AND HAPPINESS
Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

తుంగలాం పరిసర ప్రాంతాల ప్రజలకు నెరవేరనున్న చిరకాల కోరిక

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అటోనగర్ పరిసర ప్రాంతాల్లో ఉన్న తుంగలాం, చుక్కవానిపాలెం, కాపు తుంగలాం, గొల్ల జగ్గరాజుపేట తదితర ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు శుభవార్త. చాలా కాలంగా ఈ ప్రాంత ప్రజలు తుంగలాం రైల్వే గేటు వలన ట్రాఫిక్ సమస్యలను ఎదుర్కొంటున్నారు. మరికొంత కాలంలోనే వీరికి ఆ సమస్య ఉండదు. ఈ ప్రాంత ప్రజలు చాలాకాలంగా ఎదురుచూస్తున్న రైలు ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి శంకు స్థాపన జరిగింది. రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ శుక్రవారం ఈ ఆర్.వో.బి. నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. సుమారు 16 కోట్ల రూపాయల సేతు బంధన్ స్కీం నిధులతో ఈ నిర్మాణ పనులు ప్రారంభించనున్నారు.

ఈ సందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గాజువాక ఆటోనగర్‌లోని తుంగలాం, చుక్కవాని పాలెం, కాపు తుంగలాం, గొల్ల జగ్గరాజుపేట తదితర ప్రాంతాల ప్రజలు దశాబ్దాల కాలంగా ఈ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. రైల్వేగేట్ పడితే పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య తలెత్తుతోందని దీని పరిష్కారానికి ఇక్కడ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తూ వచ్చారని చెప్పారు. తాను కొద్ది కాలం కిందట ముఖ్యమంత్రిగా కలిసి హెలికాప్టర్‌లో ప్రయాణిస్తున్నప్పుడు, ఈ ప్రాంతాన్ని చూపిస్తూ ఇక్కడి సమస్యను వివరించానని చెప్పారు. ముఖ్యమంత్రి కూడా సత్వరమే ఈ సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అప్పట్లోనే ఆదేశించారని అమర్నాథ్ తెలియజేశారు. ఈ ఆర్.వో.బి కి సంబంధించి రైల్వే శాఖ తన పరిధిలోని ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన పనులు పూర్తి చేసిందని, ఆర్ అండ్ బి ఇప్పుడు 16 కోట్ల రూపాయల వ్యయంతో మిగిలిన పనులు పూర్తి చేస్తుందని చెప్పారు. ఈ పనులు కూడా త్వరితగతిని పూర్తి చేస్తామని, అలాగే ఈ నిర్మాణ సమయంలో స్థానికులకు ఇబ్బంది లేకుండా కూడా చూస్తామని మంత్రి అమర్నాథ్ హామీ ఇచ్చారు. ఈ నిర్మాణానికి అవసరమైతే ఏపీఐఐసీ విధులు కూడా వెచ్చిస్తామని అమర్నాథ్ తెలియజేశారు. ఇదిలా ఉండగా అనకాపల్లి, ఆనందపురం ఫ్లైఓవర్ నిర్మాణం పూర్తి అయిన తర్వాత, గాజువాకలో కూడా ఫ్లైఓవర్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అమర్నాథ్ హామీ ఇచ్చారు. కాగా విశాఖ నగరంలో సుమారు 11 ఫ్లైఓవర్ నిర్మాణానికి అవసరమైన డి.పి.ఆర్. సిద్ధమైందని త్వరలోనే ఈ నిర్మాణ పనులు కూడా ప్రారంభమవుతాయని మంత్రి అమర్నాథ్ చెప్పారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ హరి వెంకట కుమారి, ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక వైసీపీ ఇన్చార్జి ఊరుకుటి చందు, వైసీపీ నాయకుడు కాకి గోవిందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విక్టోరియా ఆసుపత్రిలో సోలార్ ప్లాంటును ప్రారంభించిన జిల్లా కలెక్టర్

ఏసి.ఎస్.ఆర్. కింద సమకూర్చిన ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విక్టోరియా(ఘోష) ఆసుపత్రిలోని విద్యుత్ అవసరాలను తీర్చే నిమిత్తం 80 కిలో వాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ విద్యుత్ ప్లాంటును జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జున శుక్రవారం ప్రారంభించారు. సి.ఎస్.ఆర్. కింద ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా కంపెనీ ఈ ప్యానళ్లను సమకుర్చగా జిల్లా కలెక్టర్ ప్రారంభించి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ సోలార్ ప్లాంటు ద్వారా నెలకు 8 వేల నుంచి 9 వేల యూనిట్ల విద్యుత్ వస్తుందని దీని వల్ల ఆసుపత్రిలో ఇక నుంచి విద్యుత్ కొరత సమస్యే ఉండదని కలెక్టర్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఘోష ఆసుపత్రిలోని రోగుల అవసరాలను తీర్చడంలో ఎంతో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ యాజమాన్యాన్ని కలెక్టర్ ఈ సందర్భంగా అభినందించారు. ఆ కంపెనీ ద్వారా కేజీహెచ్, ప్రభుత్వ వసతి గృహాలు, ఇతర చోట్ల చేపట్టిన సేవా కార్యక్రమాల గురించి ప్రస్తావించారు. విక్టోరియా ఆసుపత్రిలో కుర్చీలు కూడా సమకూర్చేందుకు ఈ కంపెనీ ముందుకు రావటం హర్షణీయమన్నారు. అందరూ ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని కోరారు.

కార్యక్రమంలో ఘోష ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎం. రవీంద్రనాథ్, ఆర్సెల్లార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ఇండియా లిమిటెడ్ హెచ్.ఆర్. హెడ్ డి.ఎస్. వర్మ, ఇతర అధికారులు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

25న ఏపీపీఎస్సీ గ్రూప్ - 2 పరీక్ష

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆదివారం నిర్వహించనున్న గ్రూప్ - 2 పరీక్షను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఏపీపీఎస్సీ పరీక్ష నిర్వహణపై రూట్ ఆఫీసర్స్ (ఆర్వో), లైజన్ ఆఫీసర్స్ (ఎల్ఓ), చీఫ్ సూపరింటెండెంట్లకు (సిఎస్) శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఉదయం ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో జరిగింది. ఈ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ సమన్వయాధికారిగా వ్యవహరించారు.

ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈ నెల 25న గ్రూప్-2 పరీక్ష జరగనుందని, ఇందుకు జిల్లాలో 47,491 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని తెలిపారు. ఉదయం 10.30గం.ల నుండి మధ్యాహ్నం 01.00గంట వరకు పరీక్ష జరుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణ కోసం 29 మంది ఆర్వోలు,105 మంది ఎల్ఓలు,105 మంది సిఎస్‌లను నియమించినట్లు పేర్కొన్నారు.

పరీక్షల నిర్వహణలో ఆర్ఓ, ఎల్ఓ, సిఎస్ లు ప్రధాన భూమిక పోషించాల్సి ఉందన్నారు. ఈ సారి ఏపీపీఎస్సీ కొత్తగా కొన్ని మార్పులను తీసుకు వచ్చిందని, వాటికి అనుగుణంగా అధికారులు నడుచుకోవాలని సూచించారు. ప్రతి కేంద్రంలో సిసి కెమెరాలు, ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు వంటి ఇతర ఏర్పాట్లను సంబంధిత అధికారులు ముందుగానే పరిశీలించి, ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు.

సీఎస్‌లు ఉదయం 8.30 గం.ల్లోగా పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, 10 ని.లకు ముందు ప్రశ్నపత్రాలను ఇన్విజిలేటర్లకు అందజేయాలని సూచించారు. పరీక్షలు ప్రారంభం నుంచి ముగిసే వరకు అత్యంత పారదర్శకంగా, పగడ్బందీగా నిర్వహించాలన్నారు.

అభ్యర్థులకు పలు సూచనలు చేసిన జేసీ

అభ్యర్థులు తమతో పాటు ఎటువంటి బ్యాగులు, పర్సులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, బుక్ లెట్లను పరీక్షా కేంద్రాల్లోకి తీసుకు రావద్దన్నారు.

పరీక్షా సమయానికి గంట ముందు కేంద్రంలోకి అనుమతిస్తారని, పరీక్ష సమయానికి 15ని.ల తర్వాత అనుమతించబోరని స్పష్టం చేశారు.

40% దాటిన దివ్యాంగులు తమతో సహాయకులను తీసుకురావచ్చని, అయితే వారు డిగ్రీ కంటే తక్కువ విద్యను అభ్య సించిన వారై ఉండాలని పేర్కొన్నారు.

పరీక్ష సమయం పూర్తయ్యే వరకు పరీక్షా కేంద్రంను అభ్యర్థులు విడిచి వెళ్ళారాదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ కుమార్, ఏపీపీఎస్సీ డిప్యూటీ సెక్రెటరీ కె.వి.ప్రసాద్, అసిస్టెంట్ సెక్రెటరీ ఎన్.వి.నుబ్బయ్య, సెక్షన్ ఆఫీసర్ సుధాకర్ బాబు, కలెక్టర్ కార్యాలయ పర్యవేక్షకులు డి. రవి, సిబ్బంది ఎ. సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు

విజయనగరం: ఈ నెల 25న జరగనున్న గ్రూప్-2 పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.డి అనిత తెలిపారు. ఈ పరీక్ష ఉదయం 10.30 నుండి 1 గంట వరకు జరుగుతుందని, జిల్లాలో 80 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. 80 కేంద్రాలకుగాను 24 రూట్లుగా విభజించి 24 మంది జిల్లా అధికారులను రూట్ ఆఫీసర్లగా నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు లైజన్ అధికారులుగా తహసిల్దార్‌లను నియమించామని తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో రూట్ ఆఫీసర్లు, లైజన్ ఆఫీసర్లతో సమావేశం ఏర్పాటు చేసి పరీక్షా నిర్వహణ, నిబంధనలపై అవగాహన కలిగించారు. రూట్ అధికారులు ముందు రోజే వారి రూట్లను తనిఖీ చేసుకోవాలని తెలిపారు. పరీక్షా పత్రాలు తీసుకున్న దగ్గర నుండి పరీక్ష అనంతరం ఆన్సర్ పేపర్లను సబ్మిట్ చేసే వరకూ చీఫ్ సూపరింటెండెంట్లు బాధ్యత తీసుకోవాలని సూచించారు. పేపర్లు తీసుకునేటప్పుడు వెన్యూ కోడ్ సరి చూసుకోవాలని, పరీక్షకు సంబంధించిన ప్రతి అంశాన్ని క్షున్నంగా చదువుకోవాలని తెలిపారు. అదే విధంగా లైజన్ అధికారులు పరీక్షా కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, సీటింగ్ ఏర్పాట్లు, తాగు నీటి సదుపాయం, మహిళలకు, పురుషులకు వేర్వేరుగా టాయిలెట్లు ఉండేలా ఏర్పాట్లను చేయించాలన్నారు. ఉదయం 9.30 గంటల తర్వాత మెయిన్ గేట్లను మూసివేయాలని, పరీక్ష పూర్తి అయిన తర్వాత 1 గంటకే అభ్యర్థులను బయటకు విడిచిపెట్టాలని సూచించారు. పరీక్ష హాల్‌లో ప్రతి రూమ్ వద్ద అభ్యర్థుల నంబర్లను డిస్ప్లే చేయాలనీ, రూమ్ లను చూపేలా డిస్ప్లే బోర్డులను ఏర్పాటు చేయాలనీ, రూమ్ ప్లాన్‌లో ఏ పి ఎస్ సి ఇచ్చిన నమూనానే పాటించాలని తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్ ల వెంటనే ఇన్విజిలేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలను వివరించాలన్నారు. అత్యవసర చికిత్స నిమిత్తం వైద్య సేవలను ఏర్పాటు చేయాలనీ, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. వికలాంగులకు, గర్భిణీలకు వీలున్నంత వరకు గ్రౌండ్ ఫ్లోర్‌లో ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్షలలో ప్రతి విషయాన్నీ స్పష్టంగా చదువుకొని నిబంధనలను అనుసరిస్తూ విజయవంతంగా నిర్వహించాలని కోరారు.

ఏ పి ఎస్ సి సభ్యులు శంకర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 899 పోస్టుల కోసం 4,83,525 మంది అభ్యర్థులు గ్రూప్ 2 స్క్రీనింగ్ పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. జిల్లా ప్రధాన కేంద్రంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, సిబ్బందికి గానీ అభ్యర్థులకు గానీ సందేహాలుంటే నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

అభ్యర్థులకు సూచనలు : హాల్ టికెట్ తో పాటు ఏదైన ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరి

పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 9.30 గంటల నుండి 10.15 వరకు మాత్రమే హాల్ లోనికి అనుమతించడం జరుగుతుందని డి.ఆర్.ఓ స్పష్టం చేసారు. పరీక్ష హాల్‌లోనికి సెల్ ఫోన్ గానీ, స్మార్ట్ వాచ్‌లను గానీ మరే విధమైన ఎలక్ట్రానిక్ పరికరాలను గానీ తీసుకు వెళ్లకూడదని తెలిపారు. పరీక్ష తర్వాత పేపర్ పూర్తి అయినా సరే ఒంటి గంట తర్వాత మాత్రమే అభ్యర్థులు బయటకు వెళ్ళాలని, అభ్యర్థులు హాల్ టికెట్‌తో పాటు ఏదైనా ఫోటో గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకువెళ్లాలని స్పష్టం చేసారు. వికలాంగులకు 40 శాతం పైబడిన వికలాంగత్వం ఉన్న వారు స్క్రైబ్‌ను స్వయంగా తీసుకురావచ్చనని లేదా సెంటర్‌లోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే స్క్రైబ్ యొక్క విద్యార్హత, పరీక్ష విద్యార్హత కన్నా తక్కువ స్థాయి ఉండాలని తెలిపారు. స్క్రైబ్ అవసరం ఎవరెవరికి ఉందో ఆయా కేంద్రాలకు ముందే తెలియజేయడం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశంలో ఏపిపిఎస్సి అసిస్టెంట్ సెక్రటరీ వెంకట రావు, ఇతర సిబ్బంది, పలు కళాశాలల, పాఠశాలల యాజమాన్యాలు, చీఫ్ సూపరింటెండెంట్లు, రూట్, లైజన్ అధికారులు పాల్గొన్నారు.

విశాఖ ఆరువేల నియోగి బ్రాహ్మణ సంక్షేమ సంఘము

ఆధ్వర్యంలో

రి.నెం. 72/2016

బ్రాహ్మణ వధూ వరుల వివాహ పరిచయ వేదిక

తేది. 25-02-2024 ఉ॥ గం॥ 9.30 ని॥ ల నుండి

శ్రీ ఆశీర్వాద రైల్వే ఫంక్షన్ హాల్, ధర్మానగర్, కంచరపాలెం, విశాఖపట్నం

For Off line Registration plz Contact :

Smt. Aduri Kalyani @ 0891 - 2534289
Sri Aduri Nageswar Rao @ 7569084081
Sri S.S. Pratap @ 9912833506
Smt. Ramya Sagar @ 7899533399
Sri S.V.R. Murthy @ 9397678826
Sri B.V. Prasad @ 9848127681
Smt. Pogaru Lakshmi @ 9885710983

For On line Registration plz Contact :

Sri P. Satyanarayana @ 8885953378
Sri A. Radha Krishna @ 9490132636

Last Date for Registration : 18-02-2024

రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము

మొగిలిచెర్ల - నెల్లూరు జిల్లా

తేది : 24 - 02 - 2024

శనివారం మాఘమాస పౌర్ణమితిథి నాడు

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము

మొగిలిచెర్ల

ఉ॥ గం॥9.00 నుండి

మధ్యాహ్నం గం॥12.45 నిమి॥ వరకు

శ్రీలక్ష్మీనారాయణ హోమము

నిర్వహింపబడును.

ఈ హోమము నందు ప్రత్యక్షముగా మరియు పరోక్షముగా పాల్గొనదలచిన భక్తులు

సంప్రదించవలసిన నెంబర్లు

9908973699 9948742865 6302616897

భక్తులెల్లరూ ఈ హోమములో పాల్గొని తరించగలరు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676